

విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

మంగళవారం, 16 సెప్టెంబర్ 2025 | 8 పేజీలు

న్యాయపరమైన సమస్యలు సత్వరం పరిష్కరించాలి

- జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి

విశాలాంధ్ర-రాయచోటి: ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా వచ్చే అర్జీలను పరిశీలించి న్యాయపరమైన వాటిని సత్వరం పరిష్కరించాలని అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి పోలీస్ అధికారులను ఆదేశించారు. అన్నమయ్య జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల అర్జీలను స్వీకరించి అర్జీదారులతో స్వయంగా మాట్లాడారు. కుటుంబ కలహాలు సైబర్ మోసాలు, ఆస్తి వివాదాలు నకిలీ పత్రాలు అధిక వడ్డీలు ఆన్లైన్ మోసాలు ప్రేమ పేరుతో మోసాలు తదితర అంశాలను స్వయంగా ఎస్పీ విచారణ జరిపారు. అర్జీదారుల సమస్యలపై చట్టపరమైన చర్యలు తీసుకున్న వెంటనే కూడిన నివేదికలను జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయానికి తెలియజేయాలన్నారు.

అర్జీలను నాణ్యతగా పరిష్కారం చేయాలి

విశాలాంధ్ర-రాయచోటి: పిజిఆర్ఎస్‌లో వచ్చే అర్జీలకు నాణ్యతతో పరిష్కారం చూపాలని డిఆర్ఓ మధుసూదన్ రావు అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. డిఆర్ఓ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా ప్రజల నుండి స్వీకరించిన విజ్ఞప్తులను నాణ్యతతో వేగవంతంగా పరిష్కరించాలని అధికారులకు సూచించారు. క్షేత్రస్థాయిలో నిశితంగా అర్జీలను పరిశీలించి నిర్దిష్ట కాలపరిమితిలోగా ప్రజా సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఎన్నో వ్యయ ప్రయాసలతో, సుదూర ప్రాంతాల నుంచి జిల్లా కేంద్రం రాయచోటికి వచ్చిన అర్జీదారులకు జిల్లా కలెక్టర్ స్నాక్స్, వాటర్ బాటిల్, టీ సౌకర్యాలను కల్పించారు. అర్జీదారులు ఈ సౌకర్యాలను వినియోగించుకొని ఆనందం వ్యక్తం చేశారు. పలు ప్రాంతాల నుండి వచ్చిన అర్జీలను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు.

శాంతిభద్రతలకు అధిక ప్రాధాన్యత

- చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై కఠినంగా వ్యవహరిస్తాం - జిల్లా నూతన ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: జిల్లాలో పోలీస్‌శాఖ పట్ల ప్రజలలో మరింత నమ్మకం పెంపొందించేలా శాంతిభద్రతల పరిరక్షణకు చర్యలు తీసుకుంటామని జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన షెల్కే నచికేత్ విశ్వనాథ్ పేర్కొన్నారు. సోమవారం జిల్లా ఎస్పీగా ఆయన బాధ్యతలు చేపట్టారు. ముందుగా జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా సాయుధ బలగాల నుండి గౌరవ వందనం స్వీకరించిన అనంతరం వేదపండితుల ఆశీర్వచనాలతో జిల్లా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్పీ మీడియాతో మాట్లాడారు. జిల్లాలోని అధికారులు, మీడియా, ప్రజల భాగస్వామ్యంతో డ్రగ్స్, గ్యాంబ్లింగ్, క్రికెట్ బెట్టింగ్, ఇతర అసాంఘిక కార్యకలాపాలు, చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై చాలా కఠినంగా వ్యవహరిస్తామని తెలిపారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మీడియా సమావేశంలో అదనపు ఎస్పీ(అడ్మిన్) ప్రకాష్ బాబు, అదనపు ఎస్పీ(ఎ.ఆర్) రమణయ్య, స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ సుధాకర్, కడప డీఎస్పీ వెంకటేశ్వర్లు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్లు దారెడ్డి భాస్కర్ రెడ్డి, శివశంకర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా ఫిర్యాదుల పట్ల అలసత్వం వద్దు

- సత్వరం స్పందించి పరిష్కరించాలి - శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షించేది లేదు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: జిల్లాలో ప్రజా సమస్యలపై పోలీస్ అధికారులు తక్షణమే స్పందించి పరిష్కరించాలని, అలసత్వం ఉండరాదని ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో కడప సబ్ డివిజన్ పోలీస్ అధికారులు, ఇతర ప్రత్యేక విభాగాల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఎస్పీ మాట్లాడుతూ జిల్లాను అధ్యయనం చేసి శాంతి భద్రతల పరిరక్షణకు ఎలాంటి చర్యలు తీసుకోవాలో తీసుకుంటామన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటివారినైనా ఉపేక్షించేది లేదన్నారు. శాంతి భద్రతల పరిరక్షణ విధుల్లో నిర్లక్ష్యంగా ఉంటే పోలీస్ అధికారులపై చర్యలు తప్పవన్నారు. అసాంఘిక కార్యకలాపాలు, చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు. ప్రతి పోలీస్ అధికారితో వ్యక్తిగతంగా ఇంటరాక్ట్ అవుతామన్నారు. హోంగార్డ్ స్థాయి నుండి అదనపు ఎస్పీ స్థాయి వరకూ తనను ఎప్పుడైనా కలవచ్చని తెలిపారు.

సదస్సులో పాల్గొన్న కడప కలెక్టర్

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్: అమరావతిలోని ఏపి సచివాలయంలో సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరుగుతున్న నాలుగవ జిల్లా కలెక్టర్ల సదస్సులో భాగంగా జిల్లా సమగ్రాభివృద్ధికి తీసుకొంటున్న చర్యలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి కడప కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి వివరించడం జరిగింది.

ప్రణాళికతో ముందుకు వెళ్తాం

- కలెక్టర్ల సదస్సులో కలెక్టర్ నిశాంత్ కుమార్

విశాలాంధ్ర-రాయచోటి: అన్నమయ్య జిల్లాలో ఉద్యానవన పంటల విస్తీర్ణాన్ని పెంచాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 04వ కలెక్టర్ల సదస్సులో పేర్కొన్నారు. ముఖ్యమంత్రి అధ్యక్షతన అమరావతిలో జరుగుతున్న 4వ కలెక్టర్ల సదస్సులో అన్నమయ్య జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పాల్గొన్నారు. ..మిగతా 2లో

అర్జీదారుల సమస్యలను పరిష్కరించాలి

- డిఆర్వో విశ్వేశ్వర నాయుడు

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్: ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ, అర్జీలకు త్వరితగతిన పరిష్కారం అందించాలని డిఆర్వో విశ్వేశ్వర నాయుడు అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం సభ భవన్‌లో ఏర్పాటు చేసిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పిజిఆర్ఎస్) లో డిఆర్వో విశ్వేశ్వర నాయుడు, వివిధ శాఖల జిల్లా అధికారులతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు.. క్షేత్ర స్థాయికి స్వయంగావెళ్లి క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. అర్జీలు పెండింగ్ లేకుండా రీఓపెన్ కాకుండా జాగ్రత్త వహించాలని అధికారులకు సూచించారు. క్రింది స్థాయి అధికారులను పంపకుండా స్వయంగా అధికారే వెళ్లాలని అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వర నాయుడు,ఎస్సీ వెంకటపతి, జడ్పీ సీఈవో ఓబులమ్మ, జిల్లా పర్యాటక అధికారి సురేష్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మలేరియా ప్రబలకుండా అప్రమత్తంగా ఉండాలి

- జిల్లా మలేరియా అధికారి రామచంద్ర రెడ్డి

విశాలాంధ్ర-గాలివీడు: మలేరియా ప్రబలకుండా అప్రమత్తంగా ఉండాలని జిల్లా మలేరియా అధికారి రామచంద్ర రెడ్డి వైద్య సిబ్బందిని సూచించారు. సోమవారం మండలంలోని చీమల చెరువుపల్లి గ్రామం కొప్పులవాండ్ల పల్లెలో నూలివీడు పిహెచ్సి వైద్యాధికారిణి డా.శ్వేతా ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరాన్ని ఆయన సందర్శించారు. అనంతరం జ్వరంతో బాధపడుతున్న వారికి చికిత్స అందించి అవసరమైన వారిని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. ల్యాబ్ టెక్నీషియన్లు శివ మధుసూదన్ బృందం జ్వరపీడితులకు రక్త నమూనాలు ..మిగతా 2లో

దోబి ఘాట్‌లో వర్క్‌షెడ్స్ నిర్మాణానికి భూమి పూజ

- 30 లక్షల అంచనా వ్యయంతో నిర్మాణాలు - ఎమ్మెల్యే షాజహాన్ బాషా

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లె పట్టణం అమ్మ చెరువు దోబీ ఘాట్‌లో వర్క్ షెడ్స్ నిర్మాణానికి ఎమ్మెల్యే షాజహాన్ బాషా భూమి పూజ చేశారు. సోమవారం భూమి పూజ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే కి రజక సంఘాల సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షులు, టిడిపి బిసి సెల్ నియోజకవర్గం అధ్యక్షులు ముసలి కుంట నాగయ్య, శ్రీ రామ రజక సంఘం అధ్యక్షులు వెంకటరమణ, టిడిపి రాష్ట్ర రజక సాధికార కమిటీ సభ్యులు ముదిమడుగు రామ్మూర్తిలు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం 30లక్షల అంచనా వ్యయం తో దోబీ ఘాట్ నందు వర్క్ షెడ్స్ నిర్మాణానికి భూమి పూజ నిర్వహించడం జరిగింది. ఎమ్మెల్యే మాట్లాడుతూ తనన్ని ప్రారదోలు తామబాటు తనాన్ని ప్రారదోలు తామన్నారు. దీనిపై మునిసిపల్ కమిషనర్‌కు ఫోన్ చేసి రానున్న మునిసిపల్ కౌన్సిల్ సమావేశం లో దోబీ ఘాట్ లో వర్క్ షెడ్ నిర్మాణానికి వీలుగా 30లక్షలు రూపాయలు కేటాయించే అంశాన్ని కౌన్సిల్ అజెండా లో చేర్చాలని ఆదేశించారు. అలాగే తాను మొదటి పర్యాయం ఎమ్మెల్యేగా వున్నప్పుడే దోబీ ఘాట్‌ను మంజూరు చేయడం జరిగిందని గుర్తు చేస్తూ, అన్ని విధాలుగా మౌలిక సదుపాయాలు కల్పిస్తామని పేర్కొన్నారు. ప్రభుత్వం రజకుల సంక్షేమానికి కట్టుబడి ఉందని తెలిపారు. ముసలి కుంట నాగయ్య మాట్లాడుతూ మదనపల్లిలో రజకులకు అండగా నిలవడంతో పాటు అభివృద్ధికి ఎమ్మెల్యే అందిస్తున్న సహకారం ఎన లేనిదని కొనియాడారు. అమ్మ చెరువు లో దోబీ ఘాట్ అభివృద్ధికి అండగా నిలిచిన ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపారు. వెంకటరమణ మాట్లాడుతూ రజకులకు ఉపాధి కల్పించే విధంగా ఎమ్మెల్యే అందిస్తున్న సహకారానికి రుణ పడి ఉంటామని పేర్కొన్నారు. అలాగే వర్క్ షెడ్స్ ను పూర్తి చేస్తే రజకులు ఏడాది పూర్తి కాలంలో తమ వృత్తి బాధ్యతలు నిర్వహించు కోవడానికి వీలు కలుగు తుందని కావున ఎమ్మెల్యేకి ధన్యవాదములు తెలిపారు. కార్యక్రమంలో మల్లికార్జున రజక సంఘం అధ్యక్షులు వెంకట లక్ష్మమ్మ, సత్యసాయి రజక సంఘం అధ్యక్షులు నాగరాజ, పోలేరమ్మ రజక సంఘం అధ్యక్షులు రామ్మూర్తి, వేమ నారాయణ, చంద్ర, శ్రీనివాసులు, కలిచర్ల రామ్మూర్తి, మంగమ్మ, లక్ష్మీదేవి కూటమి నాయకులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

పశువులకు గాలికుంటు నివారణ టీకాలు తప్పనిసరి

విశాలాంధ్ర-సుండుపల్లె: పశువులకు గాలి కుంటు నివారణ టీకాలు తప్పనిసరిగా వే యించాలని డాక్టర్ డి.మాలకొండయ్య తెలి పారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఉచితంగా గాలికుంటు నివారణ టీకాలను అందజేయడం జరిగిందన్నారు. అందులో భాగంగా సోమవారం సుండుపల్లి మండ లంలోని మాచిరెడ్డిగారిపల్లి, ముడుం పాడు, మడితాడు, బాగంపల్లి గ్రామపంచాయతీలో గేదెలు ఆవులకు గాలి కుంటు నివారణ టీకాలు వేయడం జరిగిందన్నారు. సుమా రు 400 ఆవులకు 68 గేదెలకు టీకాలు వేసినట్లు తెలిపారు. బాగంపల్లె రైతు సేవా కేంద్రంలో గాలికుంటు నివారణ టీకాల వలన కలిగే ప్రయోజనాలను తెలియజేయ డం జరిగిందన్నారు. కార్యక్రమంలో పశు సంవర్ధక శాఖ సహాయకులు విజయ్ కుమార్, డాక్టర్ రవిబాబు పాల్గొన్నారు.

ఇంటింటా ఫీవర్ సర్వే, లార్వా సర్వే నిర్వహించాలి

విశాలాంధ్ర-సింహాద్రిపురం: ప్రస్తుతం సీజ నల్ వ్యాధులు ప్రబలడే అవకాశం ఉంది కాబట్టి ఇంటింటి ఫీవర్ లార్వా సర్వే ఆశ కార్యకర్తలు ప్రతిరోజు గృహ పాలలో ఫీవర్ సర్వే కచ్చితంగా నిర్వహించాలని జిల్లా ఉప వైద్యారోగ్యశాఖ అధికారి డా. ఖాజా మొహిద్దీన్ సూచించారు. ప్రజలకు ఫ్రైడే-డ్రైడే ప్రాము ఖ్యత గురించి తెలియజేశారు. కార్యక్రమం లో వైద్యాధికారి డాక్టర్ కుమార్, సబ్ యూ నిట్ అధికారి సిద్దయ్య, సూపర్ వైజర్ విజయలక్ష్మి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మలేరియా ప్రబలకుండా అప్రమత్తంగా ఉండాలి

మొదటి పేజీ తరువాయి

సేకరించి డీఎంఓ సూచనల మేరకు కడప రిమ్స్ మైక్రోబయాలజీ విభాగానికి పంపించామన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా గ్రామాల్లో డ్రైడే ఫ్రైడే ప్రాముఖ్యతను వివరిస్తూ పైరిత్రిమ్ స్ప్రెయింగ్ చేయించి, ప్రజలు దోమతెరలు వాడే విధంగా అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ అధికారి జయరామయ్య, వైద్య సిబ్బంది అహమ్మద్, సాయి చందన, ఏఎన్ఎమ్, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

ప్రణాళికతో ముందుకు వెళ్లాం

మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో వ్యవసాయ ఆధారిత రైతుల ఎక్కువగా ఉన్నారని వర్షపాతం తక్కువగా ఉండటం వల్ల ఈ సంవత్సరం సాగు తక్కువగా ఉందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి అన్నమయ్య జిల్లాను ఉద్దేశించి మాట్లాడుతూ... అన్నమయ్య జిల్లాలో ఉద్యాన పంటల విస్తీర్ణాన్ని పెంచేందుకు కృషి చేయాలని సూచించారు. దీనికి స్పందించిన కలెక్టర్ నిశాంత్ కుమార్ ఉద్యానవన పంటల విస్తీర్ణతను పెంచడానికి ప్రణాళికతో ముందుకు వెళ్లామని పేర్కొన్నారు.

గాలేరు-నగరి సుజల స్రవంతికి నిధులు కేటాయించాలి

- వేగవంతంగా పనులు పూర్తి చేయాలి
- నిధుల కొరతతో పెండింగ్ పనులను ఎక్కడికి అక్కడే వదిలేసిన గుత్తేదారులు
- జిఎన్ఎస్ఎస్ కెనాల్ పనులకు నిధులు కేటాయించాలి
- నియోజకవర్గంలోని 90వేల ఎకరాల ఆయకట్టుకు నీరందించాలి
- కడప నగరానికి కొప్పర్తి పారిశ్రామిక వాడకు తాగునీటి ఇబ్బందులను తీర్చాలి

విశాలాంధ్ర-కడప: నిత్య కరువులతో వలస లను నివారించడానికి రాయలసీమను కరు వు విముక్తి నుండి కాపాడ్డానికి రాయలసీమ కు జీవనదిగా ఉన్న గాలేరు నగరి సుజల స్రవంతి పథకం కమలాపురం నియోజకవ ర్గంలో ఆగిపోయిందని గాలేరు నగిరి సృజల స్రవంతి రెండవ దశ పనులను ప్రారంభించి నప్పటికీ నిధుల కొరతతో పనులు నత్తనడక నడుస్తున్నాయని తక్షణం రాష్ట్ర ప్రభుత్వం వి ధులు కేటాయించి కమలాపురం నియోజక వర్గంలోని 90వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు కడప నగరానికి, కొప్పర్తి పారిశ్రా మిక వాడకు తాగునీటి అవసరాలను తీర్చా లని రాష్ట్ర ముఖ్యమంత్రి చొరవ చూపాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి చంద్రశేఖర్ బి వెంకట రాములు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక పెండ్లిమర్రిలోని విలేకరుల సమా శంలో వారు మాట్లాడుతూ శ్రీశైలం జలాశ యం నుండి వరద జలాలను గండికోట ప్రాజెక్టు ద్వారా పోతిరెడ్డి హెడ్ రెగ్యులేటర్ నుండి నగిరి వరకు వెళ్ళవలసిన జిఎన్ఎస్ ఎస్ కెనాల్ పనులు నత్త నడకన నడుస్తున్నాయని గత ప్రభుత్వాల వైఫల్యం వల్ల పనులు ముందుకు సాగలేదన్నారు ప్రస్తుతం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గాలేరు నగరి సుజల స్రవంతి పథకానికి నిధులు కేటాయించి పనులను ప్రారంభించి రైతుల కష్టాలను పట్టణ ప్రాంత ప్రజల తాగునీటి ఇబ్బందులను నెరవేర్చాలని కోరారు గుత్తేదారులు నిధులు లేకపోవడంతో అర్థాంతరంగా పనులను ఎక్కడికి అక్కడ వదిలేసిన పరిస్థితిని ఆయన గుర్తు చేశారు తక్షణం జిఎన్ఎస్ఎస్ కెనాల్కు నిధులు కేటాయించి త్వరితగతిన పూర్తి చేయాలని ఇదివరకే స్థానిక శాసనసభ్యులు పుత్త కృష్ణ చైతన్య రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి కూడా విన్నవించినట్లు ఆయన తెలిపారు నిధులు కేటాయించి రైతుల కష్టాలతో పాటు పట్టణ ప్రాంత ప్రజల ఇబ్బందులు పరిశ్రమలకు తాగునీటి అవసరాలు తీర్చాలని వారు కోరారు

జాతీయ పశు వ్యాధి నియంత్రణ పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-రాయచోటి: సెప్టెంబర్ 15 నుండి అక్టోబర్ 15 వరకు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిం చబడే జాతీయ పశు వ్యాధి నివారణ పథకంలో భాగంగా గాలికుంటు వ్యాధికి ఇంటి వద్దనే పశువులకు టీకాల పంపిణీ జరుగుతుందని దీనిని రైతులందరూ సద్వి నియోగం చేసుకోవాలని జిల్లా సంయుక్త కలెక్టర్ పిలుపునిచ్చారు. సోమవారం సాయంత్రం రాయచోటి కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో పశుసంవర్ధక శాఖ వారి ఆధ్వర్యంలో రూపొందించిన జాతీయ పశు వ్యాధి నియంత్రణ పథకంపై గోడ పత్రికను జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ ఆవిష్కరిం చారు. కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి గుణశేఖర్ పిళ్ళై, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

'స్వస్థ్ నారీ సశక్తి పరివార్ అభియాన్'ను విజయవంతంగా చేయండి

విశాలాంధ్ర-కడప: ఈనెల 17 నుండి అక్టోబర్ 2 వరకు జరగబోయే "స్వస్థ్ నారీ సశక్తి పరివార్ అభియాన్" కార్యక్రమంను విజయవంతంగా నిర్వ హించేందుకు సంబంధిత శాఖలు సమ న్వయంతో పని చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ అదితిసింగ్ పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం జిల్లా సచివాలయంలోని బోర్డ్ రూమ్ నందు ఈ నెల 17 వ తేదీ నుండి అక్టోబర్ 2 తేదీ వరకు జరిగే స్వస్థ్ నారీ సశక్తి పరివార్ అభియాన్ పథకం అమలుకు సంబంధించి సంబంధిత శాఖల అధికారులతో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్స్ కమిటీ సమా వేశం జిల్లా జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు.

ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం

- ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: రాష్ట్ర ముఖ్యమం త్రి సహాయ నిధి పేదలకు వరం అని ఎమ్మె ల్యే ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్, కడప కుడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మన్ తెలు గుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ముక్కా రూపానందరెడ్డి సతీమణి తెలుగు మహిళా నాయకురాలు ముక్కా వరలక్ష్మి పేర్కొన్నారు. సోమవారం ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్ లను తీసుకుని స్వయంగా భాదితుల నివాసా లకు వెళ్లి ఆప్యాయంగా పలకరించి చెక్ లను అందజేసి వారిలో సంతోషాన్ని నింపారు. కోడూరు మండలంలోని కె బుడుగుంటపల్లి గ్రామానికి చెందిన బండారు శివమ్మ కు 23,920,రెడ్డివారిపల్లికి చెందిన పంద్రా చిన్న నరసింహులుకు 48,942, కోడూరు టౌన్ బలిజవీదికి చెందిన చెన్నంశెట్టి వెంకటహె మంత్ తరపున తల్లి చెన్నంశెట్టి వెంకటధన మ్మకు 30,000, కోడూరు టౌన్ రెండవ వా ర్డుకు చెందిన మండల అహల్య కు 20,524, పగడాలపల్లికి చెందిన తురక కుమారస్వా మికి 44,478, ఓబనపల్లి గ్రామానికి చెందిన లింగత మహేంద్రకు 25,000, జంగిటివారి పల్లికి చెందిన నిమ్మల రెడ్డెమ్మకు 92,650, అనంతరాజుపేటకు చెందిన డబ్బి వెంకటల క్ష్మికి 58,770, వెంగమరాజుపోడు కు చెం దిన హస్తి సుబ్బరామరాజు కు 40,226, నా రాయణ రాజు పోడు చెందిన నరికే చిన్నమ్మ కు 25,541, రాఘవరాజుపురం చెందిన చనుమూరి అరుణకు 23,400, ఉల్లగట్టు పోడుకు చెందిన మధు సుబ్బరామయ్య మర ణంతో భాదిత కుటుంబానికి 1,33,404 రూ పాయల చెక్లను తీసుకుని బాధితుల ఇంటికి వెళ్ళి అందజేశారు. ఈ కార్యక్రమంలో సింగ మాల విశ్వనాథ రెడ్డి, మహేంధర్ రెడ్డి, మల్లి ఖార్జునరెడ్డి, వేణుగోపాల్రెడ్డి, నవీన్, హెమ్ రాజ్, పోకల మణి, భువనేశ్వర్, రాజశేఖర్, శిద్దేశ్వర, అజయ్, సుబ్బరామిరెడ్డి, మౌలా పఠాన్, గిరినాయుడు, సుకుమార్ రెడ్డి, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇంద్ర భవనం లాంటి మెడికల్ కాలేజీ మీకు కనిపించలేదా!

- కబ్జున్న కబోదుల్లా వ్యవహరిస్తున్న కూటమి ప్రభుత్వం
- పిపిపి విధానాన్ని అడ్డుకుంటాం
- కడప జిల్లా వైసిపి అధ్యక్షుడు రవీంద్రనాథ్రెడ్డి

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందులలో ఇంద్ర భవనం లాంటి వైకాపా ప్రభుత్వం నిర్మిస్తే కళ్ళున్న కబోదిలా కూటమి ప్రభు త్వం వ్యవహరిస్తోందని జిల్లా వైకాపా అధ్య క్షుడు, కమలాపురం మాజీ శాసనసభ్యుడు రవీంద్రనాథరెడ్డి ఆరోపించారు. సోమవారం పులివెందులలోని మెడికల్ కాలేజీని రవీం ద్రనాథ్రెడ్డితో పాటు, డిప్యూటీ సీఎం అం జాద్ భాష, మాజీ శాసనసభ్యులు రఘురాం రెడ్డి, రాచమల్లు శివప్రసాద్ రెడ్డి, గడికోట శ్రీకాంత్ రెడ్డి, ఎమ్మెల్సీ రామ సుబ్బారెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ చిన్నప్ప లతోపాటు పలువురు పులివెందుల మెడికల్ కాలేజీని క్షుణ్ణంగా పరిశీలించారు. కాలేజ్ స్థితిగతుల ను సూపరింటెండ్ను అడిగి తెలుసుకున్నా రు. ఈ సందర్భంగా రవీంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలో ముఖ్యమ ంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా 17 మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేశారని, అందుకు అవసరమైన నిధులను విడుదల చేసి కాలేజ్ భవనాలను పూర్తి చేశారన్నారు. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వ చ్చిన తర్వాత ఈ మెడికల్ కాలేజీలను ఎలా దోచుకోవాలో పిపిపి విధానంలో స్పష్టమైన జీవో జారీ చేశారని ఆరోపించారు. ప్రభుత్వ మెడికల్ కాలేజ్ ద్వారా ప్రతి పేదవాడికి సీట్లు లభిస్తాయని, కానీ కూటమి ప్రభుత్వం పేదవారికి సీట్లు వస్తే మాకేంటి లాభం అని ఉద్దేశంతో కోట్లాది రూపాయలు మాజేబులు నిండాలని ఉద్దేశంతోనే ప్రైవేటపరం చేశార ని ఆయన ఆరోపించారు. ఈ విధానాన్ని మా వైకాపా పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తోం దని, ప్రైవేట్ పరాన్ని మా ప్రాణాలైనా అర్పి ంచి అడ్డుకుంటామని ప్రభుత్వాన్ని హెచ్చరిం చారు. ఇప్పటికే వైద్య కళాశాల నిర్మాణ పను లు సుమారు 400కోట్ల రూపాయలతో పూర్తి అయ్యాయని ఇంకా 140 కోట్ల రూపాయలు జరగాల్సి ఉందని ఆసు పత్రితో పాటు ఇతర నిర్మాణ పనులు కూడా పూర్తయ్యాయన్నారు వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథ్ రెడ్డి, మాజీమంత్రి అంజాద్ భాష,ఎమ్మెల్సీలు రామ సుబ్బారెడ్డి, గోవింద్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే రాచమల్లి శివప్రసాద్, స్థానిక వైఎస్ ఆర్సిపి నాయకులు వైద్యశాలను కళాశాల భవనాలను పరిశీలించారు. అనంతరం వా రు విలేకరులతో మాట్లాడుతూ పేదలకు వై ద్యము వైద్య విద్యను దూరం చేయడానికి ప్రైవేటీపరం. చేస్తున్నారని పేర్కొన్నారు. టిడ పి నాయకుల కమిషన్ల కోసం మెడికల్ క ళాశాలలో ప్రైవేట్ వాళ్లకు అప్పజెప్పున్నారు. పార్టీ నాయకులు కమిషన్ ఇచ్చే వారికే కళాశాలలో అప్ప చెప్పుతూ ఉన్నారన్నారు కళాశాలలో వైద్యానికి విద్య విద్యకు సౌక ర్యాలు ఉన్నాయి కాబట్టే నేషనల్ మెడికల్ కౌన్సిల్ వాటికి పర్మిషన్ ఇచ్చింది.. పులివెం దుల మెడికల్ కాలేజీకి ఒక సంవత్సరానికి 50సీట్లు ఇచ్చింది ఇంకో సంవత్సరానికి పెం చుతా వస్తామని క్లారిటీగా ఎన్ఎంసి తెలి యజేసిందన్నారు 75% పూర్తయిన బిల్డింగు ల్ని మిగిలిన వాటికి నిధులు కేటాయించి పూర్తిచేయడం చేతకాక ప్రైవేటీకరణ పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. వైద్య విద్యలో వైసిపి అధికారంలోకి వస్తే ప్రైవే టీకరణను రద్దు చేస్తామని జగన్ చెప్పినట్లు తెలిపారు. వైద్య కళాశాల ప్రైవేటీకరణ చేస్తే వైసిపి తరుపున పోరాడుతామన్నారు.

హద్దుమీరొద్దు!

- క్షతగాత్రుల ప్రాణాలతో చెలగాటమాడితే సహించం
- తీరుమారకుంటే చర్యలే..
- అంబులెన్స్ యజమానులకు సూపరింటెండెంట్ నాగేశ్వర్ రాజు హెచ్చరిక
- కదిలించిన విశాలాంధ్ర కథనం..

Visalaandhra విశాలాంధ్ర ఎఫెక్ట్ EFFECT

విశాలాంధ్ర-రాజంపేట: ప్రైవేటు అంబులెన్స్ నిర్వాహకులు హద్దుమీరితే చర్యలు తప్పవని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ పి.వి.నాగేశ్వర్ రాజు గట్టిగానే హెచ్చరించారు. సోమవారం విశాలాంధ్ర దినపత్రికలో 'ప్రైవేటు అంబులెన్స్‌ల దందా' శీర్షికన కథనం ప్రచురితమైంది. దీనిపై స్పందించిన సూపరింటెండెంట్ అంబులెన్స్‌ల నిర్వాహకులను పిలిపించారు. రోడ్డు ప్రమాదాలలో గాయపడిన వారిని సకాలంలో ఆసుపత్రికి తీసుకువచ్చి ప్రాణాలను కాపాడవలసిన బాధ్యత వైద్యులతో పాటు ప్రైవేట్ అంబులెన్స్‌ల నిర్వహకులపై కూడా ఉందన్నారు. అలా కాకుండా క్షతగాత్రుల ప్రాణాలతో చెలగాటమాడితే సహించే ప్రసక్తే లేదని హెచ్చరించారు. ప్రైవేట్ అంబులెన్స్ నిర్వహకులు హాస్పిటల్ గేటు వద్ద వాహనాలు పెట్టుకోకుండా నిర్వాహకులకు నోటీసులు అందిస్తామని ఆయన సూపరింటెండెంట్ తెలిపారు. అత్యవసర సమయంలో క్షతగాత్రులను మెరుగైన వైద్యం కోసం కడప, తిరుపతి వంటి సుదూర ప్రాంతాలకు తీసుకువెళ్లే ప్రైవేట్ అంబులెన్స్ నిర్వహకులకు ఆసుపత్రి బయట ధరల పట్టి ఏర్పాటు చేస్తామన్నారు. గతంలో తిరుపతిలో జరిగిన విధంగా ఇక్కడ జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. నిబంధనలు వ్యతిరేకిస్తే పోలీసుల దృష్టికి తీసుకువెళ్లి చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

ఆసుపత్రి సందర్శన

గ్రామీణ, పట్టణ ప్రాంతాల నుండి వివిధ సమస్యలపై ప్రభుత్వ ఆసుపత్రికి వైద్యం కోసం వచ్చే వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని సిపిఐ, సిపిఎం నాయ కులు కోరారు. సోమవారం పట్టణ కేంద్రం లో ఉన్నటువంటి 100పడకల ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని సందర్శించారు. వారు హాస్పిటల్ సూపరింటెండెంట్ పీ.వి. నాగే శ్వర్ రాజుతో హాస్పిటల్‌లో ఉన్నటువంటి కొన్ని సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లారు. ఆసుపత్రిలో డాక్టర్ల కొరత, అంబులెన్స్ కొరత కారణంగా యాక్సిడెంట్ కేసులు, ఇతర అత్యవసర రోగులను తిరుపతి, కడపకు తరలిస్తున్న విషయాన్ని వారు ప్రస్తావించారు. ఆసుపత్రిలో అవసరమైన సంఖ్యలో వైద్యులు, స్టాఫ్ సిబ్బంది లేరని వారి దృష్టికి తీసుకెళ్లారు. ప్రధానంగా కంటి, ఆర్థోపెడిక్, జనరల్ సర్జన్ వంటి కీలక విభాగాల్లో వైద్యులు అందుబాటులో లేకపోవడం వల్ల రోగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. ముఖ్యంగా సిటీ స్కాన్, రోగ నిర్ధారణ పరికరాలు లేకపోవడం వల్ల ఇతర ప్రాంతాలకు వెళ్లవలసి వస్తుందని వారి దృష్టికి తీసుకువెళ్లారు. వైద్యుల కొరత, అందుబాటులో లేని పరికరాలను ఉన్నత స్థాయి అధికారులు దృష్టికి తీసుకువెళ్లి అందుబాటులోకి తీసుకువచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి మహేష్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్వేల్ రవికుమార్, సిపిఐ పట్టణ కార్యదర్శి సికిందర్, సిపిఐ జిల్లా నాయకులు నాగేశ్వరరావు, రమణ పెంచలయ్య, సిపిఎం నాయకులు లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

న్యూస్ రీల్

భారతీయుల బలీయమైన ఐక్యత శక్తి హిందీ

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్: భారతీయులందరినీ ఐక్యంగా ఉంచే బలీయమైన శక్తి హిందీ అని ఎల్ఐసి కడప సీనియర్ డివిజన్ మేనేజర్ జీకేఆర్‌వి రవికుమార్ అన్నారు. స్థానిక డివిజనల్ కార్యాలయంలో 2025సంవత్సర హిందీ పక్షోత్సవాలను ముఖ్యఅతిథిగా జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభిస్తూ ఆయన మాట్లాడారు. అధికార భాషగా హిందీది 76 సంవత్సరాల చరిత్ర అని, ఈ సుదీర్ఘ కాలంలో హిందీ అధికార భాషగా మన జాతి అస్థిత్వానికి జయప్రదంగా ప్రాతినిధ్య వహించిందని అన్నారు. ఒక ప్రభుత్వ రంగ సంస్థగా ప్రభుత్వం నిర్దేశించిన రీతిలో కార్యాలయ నిర్వహణలో, ఉత్తర ప్రత్యుత్తరాలలో, కార్యకలాపాలలో తాము హిందీ వినియోగం వంద శాతం చేస్తున్నామని ఆయన అన్నారు. కార్యక్రమంలో అధికారులు హరేంద్ర, రమేష్ బాబు, జి.బాబు పాల్గొన్నారు. తొలుత కేంద్ర హోం మంత్రి అమిత్ షా, ఎల్ఐసి చైర్ పర్సన్ దొరై స్వామి పంపిన హిందీ దినోత్సవ శుభాకాంక్షలను పద్మజా కుమారి, శ్రీవాణి చదివి వినిపించారు.

యూరియా కొరత తీర్చాలని వినతి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్: గత రెండు వారముల నుండి రాష్ట్రంలో రైతులు యూరియా ఎరువులు లభించక, బ్లాక్ మార్కెట్ లో కొనలేక తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. దీనిపై కడప కలెక్టర్ కార్యాలయం నందు నిరసన కార్యక్రమం చేపట్టి అధికారులతో కలసి వినతి పత్రం సమర్పించిన కిస్సాన్ సెల్ కడప జిల్లా అధ్యక్షులు చిన్న రామిరెడ్డి, పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ ధ్రువ కుమార్ రెడ్డి, కమలాపురం నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ అశోక్ కుమార్ రెడ్డి, ఏపీసీసీ ప్రధాన కార్యదర్శి అలీఖాన్, డీసీసీ ఉపాధ్యక్షులు సిరాజుద్దీన్, డిసిసి ప్రధాన కార్యదర్శి గౌస్ పీర్, ఐవైసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు విజయ్ కుమార్, మైనారిటీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కమల్ బాషా, హరి ప్రసాద్, హమీద్ పాల్గొన్నారు.

కార్మికులను అర్థాంతరంగా మానుకోవాలనడం తగదు

విశాలాంధ్ర-కడప రూరల్: జిల్లాలో మధ్యాహ్న భోజన పథకంలో స్మార్ట్ కిచెన్స్ ఏర్పాటులో కార్మికులకు ఎలాంటి అన్యాయం జరగదని కూటమి ప్రభుత్వం ఓ పక్క చెబుతున్న అందుకు విరుద్ధంగా చింతకొమ్మదీన్నె మండల విద్యాశాఖ అధికారి వ్యవహరిస్తున్నారని సోమవారం స్థానిక విద్యాశాఖ కార్యాలయంలో విద్యాశాఖ అధికారి డిఇఓ శంషుద్దీన్‌కి ఏఐటీయూసీ జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రటరీ కేసి బాదుల్లా మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కామాక్షి వర్కింగ్ ప్రెసిడెంట్ మేరీ కోశాధికారి పార్వతి లక్ష్మీదేవి జయమ్మలులు వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోలుములపల్లె ప్రభుత్వ పాఠశాలలో 2003 సంవత్సరం నుంచి మధ్యాహ్న భోజన పథకంలో పనిచేస్తున్న లక్ష్మీదేవి జయమ్మలను అర్థాంతరంగా ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా మానుకోవాలని చెప్పడం మండల విద్యాశాఖ అధికారికి తగదన్నారు. కూటమి ప్రభుత్వానికి ఇలాంటి అధికారుల మూలంగానే చెడ్డ పేరు వస్తుందని అన్నారు. 20సంవత్సరాల పైబడి పని చేస్తున్న కార్మికులను ఉన్నట్టుండి పనులు మానుకోవాలి అంటే వారి కుటుంబాల పరిస్థితి ఎట్లా అని ప్రశ్నించారు. మండల విద్యాశాఖ అధికారి విధులపై విచారణ జరిపించి కార్మికులకు న్యాయం చేయాలని కోరారు.

'షరతులు లేకుండా వాహన మిత్ర అమలు చేయాలి'

విశాలాంధ్ర-కడప రూరల్: ఆటో కార్మికులకు పింఛన్‌తో కూడిన సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి. గత ప్రభుత్వం ఫైన్ లు పెంచుతూ తీసుకొచ్చిన జీవో నెంబర్ 21, 31ని రద్దు చేయాలి. ఏఐటీయూసీ కడప జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్. నాగసుబ్బారెడ్డి. ఏపీ ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఏఐటీయూసీ అనుబంధం కడప జిల్లా ప్రధాన కార్యదర్శి ఉద్దె. మద్దిలేటిలు డిమాండ్ చేశారు. సోమవారం ఆటో కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఏపీ ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఏఐటీయూసీ అనుబంధం రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా కడప నగర కమిటీ ఆధ్వర్యంలో కడప నగరంలోని ఆర్డీఓ ఆఫీస్ దగ్గర ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాగసుబ్బారెడ్డి, ఏపీ ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఏఐటీయూసీ అనుబంధం కడప జిల్లా ప్రధాన కార్యదర్శి ఉద్దె. మద్దిలేటి మాట్లాడుతూ అనంతపురంలో జరిగిన బహిరంగ సభలో సీఎం వాహన మిత్ర రూ.15వేలు ఇస్తామని, షరతులు షెరతులు పెడుతున్నారని, అలా కాకుండా వాహన మిత్ర అంతరికీ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఆటో కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఎన్నికల సమయంలో డ్రైవర్లకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలుచేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో నగర అధ్యక్షులు సుబ్బరాయుడు, ఏపీ ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఏఐటీయూసీ అనుబంధం కడప నగర ప్రధాన కార్యదర్శి నారాయణ, నగర ఆఫీస్ బేరర్స్ రెడ్డయ్య, హుస్సేన్, సునీల్, శివరాం, క్రిష్టారెడ్డి, పెంచలయ్య, మల్లికార్జున, శ్రీను, రాజా, పీరుబాషా, నజీర్, చంద్ర, శ్రీనువాసులు, నురుల్లా బేక్, సిరాజ్‌బాషా, ఆచారి, అల్లాబాకాష్, ఇగ్బాల్, నాగరాజు పాల్గొన్నారు.

దోమలను నివారించండి

విశాలాంధ్ర-బద్వేలు: దోమలను నివారించి సంపూర్ణ ఆరోగ్యవం తులు కావలని సబ్ యూనిట్ అధికారి సుబ్బరాయుడు అన్నా రు. పట్టణంలో సోమవారం విద్యానగర్, మహ బూబ్‌నగర్ సీహెచ్‌సీ పరిధిలోని మురికి నీరు కుంటలో దోమలను నివారణకు ఆయిల్ బా ల్స్ వేయడం జరిగింది. దోమల నియంత్రణ తీసుకోవాల్సిన జాగ్ర త్తలను వివరించారు. ప రిసరాల పరిశుభ్రతపై అవగా హన కలిగి ఉండాలని సూచించారు. హెల్త్ అసిస్టెంట్లు జనార్ధన్ రావు, రామయ్య, వెంకటసుబ్బయ్య, సూపర్‌వైజర్ శివరామిరెడ్డి, ఏఎన్‌ఎంలు ఆశలు పాల్గొన్నారు.

'ఆక్రమణలను అరికట్టండి'

విశాలాంధ్ర-కలికిరి: బోయకొండ గంగమ్మ గుడి చుట్టు ప్రక్కల వున్న ప్రభుత్వ భూమి ఆక్రమణను అరికట్టాలని వాడవాండ్లపల్లి వాసులు కోరారు. సోమవారం తహసీల్దార్ హరికుమార్‌కు వినతి పత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ కలికిరి-కందూరు మెయిన్ రోడ్డు ప్రక్కన సుమారు 20ఎకరాలు విస్తీర్ణంతో బోయకొండ గంగమ్మ గుడి వద్ద బండ ఉన్నదని, ఆ బండమీద మా పూర్వీకుల కొన్ని వందల ఏళ్ల దేవాలయం నిర్మించి ప్రతి ఏటా ఘనంగా తిరుణాళ్లు జరిపిస్తున్నామని వివరించారు. గుడిచుట్టు ప్రక్కల వున్న భూమిని దేవాలయానికి కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సర్వేయర్ రెడ్డప్ప, వాడవలపల్లి గ్రామస్తులు మాజీ ఎంపీటీసీ ఏతేంద్ర యాదవ్, వెంకట సుబ్రహ్మణ్యం, బాలకృష్ణ గ్రామస్తులు పాల్గొన్నారు.

అన్యాక్రాంతమైన స్థలాలను స్వాధీనం చేసుకోండి

- డీఆర్‌వోకు సిపిఐ వినతి

విశాలాంధ్ర-కడప రూరల్: కడప నగరం నడిబొడ్డున మృత్యుంజయకుంట వై-జంక్షన్ వద్ద 9సెంట్ల విలువైన ప్రభుత్వ స్థలంను ప్రహరీ నిర్మించి భూ కబ్జాదారులు ఆక్రమించారని, అక్రమ నిర్మాణాలను వెంటనే తొలగించి ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని సిపిఐ నగర కార్యదర్శి వెంకట శివ డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్‌లోని సభా భవనంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో డిఆర్ఓ విశ్వేశ్వర నాయుడుకు సిపిఐ నాయకులు వినతిపత్రం అందజేశారు. వెంకటశివ మాట్లాడుతూ నగరంలో విలువైన ప్రభుత్వ స్థలాల ఆక్రమణలు యథేచ్ఛగా జరుగుతున్నాయని, ఆదివారం మృత్యుంజయ కుంట వై జంక్షన్ వద్ద ఆర్టీసీ బస్టాండ్ అప్సరా రోడ్డుకు దాదాపు 5కోట్ల రూపాయలు విలువచేసే చిన్న చావు గ్రామ పొలం రీ సర్వే నెంబరు 754/6 లో 9 సెంట్ల ప్రభుత్వ స్థలంను తప్పుడు డాక్యుమెంట్లతో ఆక్రమణదారులు స్థల కబ్జాకు తెగబడ్డారన్నారు. స్థలం చుట్టూ ప్రహరీ నిర్మించారని, వాటిని వెంటనే తొలగించి ప్రభుత్వమే కంచె నిర్మించి ప్రభుత్వ స్థలం బోర్డు ఏర్పాటు చేయాలని, భూ కబ్జాదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు. డిఆర్ఓను కలిసిన వారిలో సిపిఐ నగర సహాయ కార్యదర్శి శంకర్‌నాయక్, బ్రహ్మం, జయరామయ్య తదితరులున్నారు.

వర్షపు నీటి సమస్యను పరిష్కరించాలి

విశాలాంధ్ర-కడప: కడప నగరంలోని ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో విద్యార్థులకు మౌళిక సమస్యలను,వర్షపు నీటి సమస్యను పరిష్కరించాలని ప్రగతిశీల రెవల్యూషనరీ విద్యార్థి, యువజన సంఘం (పిఆర్ఎస్ వైఎఫ్) ఆధ్వర్యంలో సోమవారం నాడు కడప కలెక్టరేట్ కార్యాలయంలో ప్రజాసమస్యల-పరిస్కార వేదికలో డిప్యూటి కలెక్టర్ కలెక్టర్ రంగస్వామికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పిఆర్ఎస్ వైఎఫ్ జిల్లా కన్వీనర్ ఓరుగంటి నాగేంద్రబాబు మాట్లాడుతూ ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో చిన్నపాటి వర్షం వచ్చిన కళాశాల ప్రాంగణం వర్షపు నీటితో నిండిపోతుందని తద్వారా అక్కడ చదువుతున్న విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, అనేక సంవత్సరాలు నుంచి అక్కడ వర్షం వస్తే నీరు నిల్వ ఉంటున్నా, ఆ సమస్యకు పరిస్కార మార్గం చూపకుండా ప్రిన్సిపాల్ రత్నరాజు విద్యార్థుల పట్ల నిర్లక్షంగా వ్యవహరిస్తున్నారని, ప్రస్తుతం సీజనల్ వ్యాధులు నేపథ్యంలో వైరల్ ఫీవర్లు వస్తున్నాయని, వర్షపు నీరు చేరటం వలన దోమలు ఏర్పడి విద్యార్థులకు అనారోగ్యం బారిన పడే ప్రమాదం ఉందని, అక్కడ చదువుతున్న విద్యార్థుల భవిష్యత్తు, ఆరోగ్యం దృష్టిలో పెట్టుకొని జిల్లా కలెక్టర్ స్పందించి ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో వర్షపు నీటిని తొలగించాలని లేని పక్షంలో పిఆర్ఎస్ వైఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళలను ఉధృతం చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఆర్ఎస్ వైఎఫ్ నగర నాయకులు జమీర్, సంజీవ్ రాయుడు, సుశాంత్, అజయ్ కుమార్, సుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు.

సోమిరెడ్డిపల్లి ఇంచార్జి కార్యదర్శిగా వెంకటసుబ్బయ్య

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం : సోమిరెడ్డి పల్లె పంచాయతీ సచివాలయం టౌన్ ఇన్చార్జి కార్యదర్శిగా గంప వెంకటసుబ్బయ్య సోమవారం బాధ్యతలను చేపట్టారు. సీనియర్ కార్యదర్శిగా ప్రస్తుతం చౌదరి వారిపల్లె కార్యదర్శిగా పనిచేస్తూ మండలంలోని ఇన్చార్జి డిప్యూటీ ఎంపీడీవో గా బాధ్యతలను చేస్తూ సోమిరెడ్డి పల్లె పంచాయతీ టౌన్ కార్యదర్శిగా అదనపు బాధ్యతలను తీసుకున్నారు. అయితే అధికారుల ఆదేశాల మేరకు సోమిరెడ్డి పల్లె సచివాలయం వన్ కార్యదర్శిగా అదనపు బాధ్యతలను తీసుకున్నట్లు తెలిపారు. అందరికీ అందుబాటులో ఉంటూనే ప్రజా సేవలో ఉంటానన్నారు. పారిశుద్ధ పనులపై ప్రత్యేకంగా దృష్టి పెట్టి ప్రస్తుతం ఉన్న వర్ష ప్రభావంతో గ్రామాల్లో ప్రజలు విష జ్వరాలు గురికాకుండా ప్రజల ఆరోగ్యంగా ఉండే చూస్తానని ఆయన తెలిపారు.

జూడో, రేజింగ్ పోటీలో విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర - వల్లూరు : జిల్లాలో నిర్వహించిన అండర్ 19 ఎస్‌జిఎఫ్ క్రీడ పోటీల్లో జూడో, రేజింగ్‌లో వల్లూరు ఆదర్శ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచినట్లు ప్రిన్సిపల్ ఎం.సురేష్ బాబు తెలిపారు. సోమవారం కడప మున్సిపల్ గ్రౌండ్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి జూడో, రేజింగ్ పోటీలో ఆదర్శ పాఠశాల విద్యార్థులు వసంత రెడ్డి, మణికంఠ రెడ్డి జిల్లా స్థాయిలో ఉత్తీర్ణత సాధించి వీరు రాష్ట్రస్థాయి జూడో, రేజింగ్ పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. జిల్లా స్థాయిలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను పిఈటి సుశీలమ్మ ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.

భగత్ సింగ్ నగర్ వాసుల నోటీసులకు వ్యతిరేకంగా సిపిఐ ధర్నా

పేద ప్రజలపైన వైసీపీనేతల కక్ష సాధింపు తగదు
సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర హితవు
శాశ్వతమైన పరిష్కారం చేస్తామంటూ బద్వేలు ఆర్డీఓ హామీ

విశాలాంధ్ర - బద్వేలు : భగత్ సింగ్ నగర్‌లో నివాసం ఉంటున్న పేద ప్రజల సమస్యల పైన స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో సోమవారం సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర మాట్లాడుతూ సీపీఐ ఆధ్వర్యంలో భూ పోరాటం నిర్వహించి భగత్ సింగ్ నగర్ కాలనీ ఏర్పాటు చేశారన్నారు. గత 11 సంవత్సరాలుగా పేద ప్రజలు ఎందుకు పనికిరాని అటువంటి స్థలాన్ని పునరావాస్యంగా ఏర్పాటు చేసుకొని నేడు లక్షల రూపాయలు ఖర్చుపెట్టి పక్క గృహాలు నిర్మించుకొని కూలినాలిచేసుకొని జీవిస్తా ఉంటే నేడు రెవెన్యూ అధికారులు నోటీసుల పేరుతో భయభ్రాంతులకు గురి చేయడం సరికాదన్నారు. కొంతమంది వైసీపీ నాయకులు దాన్ని కాజేయాలనేటువంటి ఉద్దేశంతో కోర్టులో ఉన్నారంటూ కోర్టును ఆశ్రయించడం తమకు తగదన్నారు. ఆ నాయకుల ఇల్లులు కూడా చెరువు పోరంపోకులోనే నిర్మించుకున్నారన్నారు ఇప్పటికైనా ఇలాంటి కార్యక్రమాలు వైసిపి నాయకులు మానుకోవాలని హితవు పలికారు. రెవెన్యూ అధికారులు చర్యలు చేపట్టాలని కాదు కూడదు అంటే మాత్రం పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వి వీరశేఖర్ ఏరియా సహాయ కార్యదర్శి విడుగు మస్తాన్ బద్వేల్ పట్టణ కార్యదర్శి. పి బాలు పట్టణ సహాయ కార్యదర్శులు నల్లి పోగు నాగేశం పొంగూరు నాగరాజు ఏరియా కార్యవర్గ సభ్యులు పివి రమణ గూడూరు పెంచలయ్య విజయమ్మ జివిఎల్ నరసింహ నాగేష్ శాఖా కార్యదర్శులు నాగ సుబ్బయ్య రమణయ్య సుబ్బారెడ్డి వెంకటయ్య నాయకులు సంజీవ్ ఏసన్న వెంకటేశు కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

మదనపల్లి మెడికల్ కాలేజీ ప్రభుత్వ ఆధీనంలోనే నడపాలి

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లి మెడికల్ కళాశాల ప్రైవేటీకరణ ద్వారా నిర్మించడానికి వ్యతిరేకంగా సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట విద్యార్థి సంఘాలు ఎస్.ఎఫ్.ఐ, ఏఐఎస్ఎఫ్, ఎన్ఎస్‌యుఐ, మదనపల్లి అభివృద్ధి వేదిక ఆధ్వర్యంలో ధర్నా అనంతరం సబ్ కలెక్టర్ చల్ల కళ్యాణికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎస్.ఎఫ్.ఐ జిల్లా అధ్యక్షుడు నరసింహ సర్వేపల్లి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మదనపల్లి మెడికల్ కళాశాల ను ప్రభుత్వ ఆధీనంలో నిర్వహించాలని, యువగళం పాదయాత్రలో ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలన్నారు. 107, 108 జి వో లను రద్దు చేసి పేద బడుగు బలహీన వర్గాలకు న్యాయం చేస్తాను యువగళం పాదయాత్రలో ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ అధికార ప్రతినిధి రెడ్డి సాహెబ్, సిపిఐ నియోజక వర్గ కార్యదర్శి మురళిలువిద్యార్థి సంఘాలకు మద్దతుగా వివిధ ప్రజా సంఘాలు మద్దతు తెలిపాయి. మదనపల్లి మెడికల్ కళాశాలలో ప్రభుత్వ ఆధీనంలో నిర్మించాలని పిపిపి విధానం ద్వారా పేద బలహీన వర్గాల ప్రజలకు వైద్యనీ దూరం చేయడమే అన్నారు. గతంలో ఇదే ముఖ్యమంత్రి చిత్తూరు మెడికల్ కళాశాల అపోలో వారికి కేటాయించారన్నారు. ఈ ప్రాంతంలో నర్సింగ్, ఒకేషనల్ కోర్సులు చదువుతున్న విద్యార్థుల, పారామెడికల్, ఫార్మసీ ఇతర వృత్తి విద్య కోర్సులు చదువుతున్న విద్యార్థులకు ఉపాధి కూడా కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేయడం దుర్మార్గమన్నారు. ఒక మెడికల్ కళాశాల నుంచి రూ. 500 కోట్ల నుంచి రూ 1000 కోట్ల వరకు కమీషన్లు తీసుకునేటటువంటి ప్రక్రియలో భాగంగానే డబ్బు ఆశతోనే ప్రయివేట్ పరం చేయడం దుర్మార్గమన్నారు. వేలాది పేద విద్యార్థుల ఆశలపై నీళ్లు చాలడమే అన్నారు. వైద్య విద్య కోసం ఏర్పాటైన ప్రభుత్వ మెడికల్ కళాశాలలను పి3 విధాన వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో విద్యార్థి సంఘాలు అధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తాము హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మాధవ్, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడు సంపత్, ఎస్ఎఫ్ఐ నాయకులు అఫ్రిద్, జయబాబు, సీపీఎం నాయకులు నాగరాజు, ఐఎఫ్‌టియు నేత కృష్ణమూర్తి, ప్రజా సంఘాల నేతలు విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

వివాహిత ఆత్మహత్యా యత్నం

విశాలాంధ్ర- మదనపల్లె : కుటుంబ సమస్యలతో వివాహిత ఆత్మహత్యా యత్నానికి పాల్పడింది. ఈ సంఘటన సోమవారం పిటియం మండలంలో జరిగింది. బాదితురాలి కుటుంబ సభ్యుల కథనం మేరకు వివరాలిలా వున్నాయి. కందుకూరు మండలం, గొల్లపల్లికి చెందిన మధు భార్య గాయత్రి (33) కుటుంబ సమస్యలపై గొడవ పడింది. దీంతో మనస్థాపానికి గురై పురుగుల మందు తాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడింది. జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో తిరుపతికి రిఫర్ చేశారు. పిటియం పోలీసులు విచారణ చేస్తున్నారు.

మిద్దె పైనుంచి పడి వ్యక్తి పరిస్థితి విషమం

విశాలాంధ్ర-మదనపల్లె : మిద్దెపై నుంచి పడిన ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. ఈ సంఘటన సోమవారం బి. కొత్తకోట మండలంలో జరిగింది. బడికాయలపల్లి పంచాయతీ, దయ్యాలవారిపల్లి చెందిన రెడ్డి శేఖర్ (45) మిద్ది పైకి వెళ్లి కిందకి దిగుతుండగా ప్రమాదవశాత్తు కాలుజారి కింద పడ్డాడు. దీంతో తలకు బలమైన గాయాలు కావడంతో గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే బాధితున్ని మదనపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు ఆసుపత్రిలో చేర్చి చికిత్స అందిస్తున్నారు. పరిస్థితి ఆందోళనకరంగా ఉందని 24 గంటలు అబ్జర్వేషన్‌లో పెట్టాలని తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర-మద నపల్లె : రోడ్డు ప్రమాదంలో వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. బాధితుని కథనం మేరకు.. పట్టణంలోని నీరుగట్టువారి పల్లెకు చెందిన ఆనంద్ (58) మదనపల్లె మండలం, పోతుబోలు సమీపంలోని శ్రీ వేద ప్రైవేట్ పాఠశాలలో బస్సు క్లీనర్ గా పనిచేసున్నాడు. విధులకు హాజరయ్యేందుకు ఉదయం ఇంటినుండి ద్విచక్ర వాహనంలో పాఠశాలకు బయలు దేరాడు. మార్గ మధ్యంలోని తురకపల్లె వద్ద ఎదురుగా కుక్క అడ్డు రావడంతో తప్పించుకునే క్రమంలో అదుపు తప్పి బోల్తాపడ్డాడు. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన బాధితున్ని స్థానికులు వెంటనే 108 లో మదనపల్లె ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

పారిశుధ్యానికి కొదవలేదు.. జ్వరాలకు అదుపు లేదు

విశాలాంధ్ర-రామసముద్రం : నిత్యం అధికారులు పారిశుద్ధ్యం పనులు చేపిస్తున్నామంటూ ఆర్భాటాలకు కొదవలేదు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల జ్వరాలు కు అదుపు లేదంటూ ప్రజలు బహిరంగంగానే మండి పడుతున్నారు. మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు గడచిన వారం నుండి జ్వరాల బారిన పడి ఇల్లకే పరిమితమయ్యారు మండలంలోని మట్లవారిపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్లో 395 మందికి విద్యార్థులకు సోమవారం 245 మంది మాత్రమే హాజరయ్యారు. 60 మంది జ్వరాల బారిన పడి పాఠశాలకు రాలేదని ప్రధానోపాధ్యాయులు తెలిపారు. అలాగే ఆదర్శ పాఠశాలలో684 మందికి597 మంది విద్యార్థులు హాజరయ్యారు 87 మందిజ్వరాలతో అల్లాడుతున్నారు అలాగే మండల కేంద్రమైన రామసముద్రం జిల్లా పరిషత్ హై స్కూల్లో 458 మందికి 369 హాజరైనట్లు ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయుడు ఫణి కుమార్ తెలిపారు. పారిశుద్ధ్యం కలుషిత నీరు వల్లే జ్వరాలు వస్తున్నాయని ప్రజలు చెబుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పారిశుద్ధ్యం పై ప్రత్యేక దృష్టిసారించి వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని ప్రజల విజ్ఞప్తి చేస్తున్నారు.

బి.మఠం మండలంలో ఆక్రమణలను అరికట్టాలి :సీపీఐ

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం : మండలంలో ఆక్రమణకు గురైన భూములను స్వాధీనం చేసుకొని అదేవిధంగా జాతీయ రహదారి భూముల కేటాయింపుల్లో జరిగిన అవినీతిపై విచారణ జరపాలని సిపిఐ మండల కార్యదర్శి పెదుల్లపల్లి ప్రభాకర్ డిమాండ్ చేశారు. సోమవారం కడప కలెక్టరేట్లోని డిఆర్ఓ విశ్వేశ్వర నాయుడుకు అర్జీ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బ్రహ్మంగారిమఠం మండలంలో 2007 తర్వాత మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో రెండు వందల ఎకరాలపైగా భూమి ఆక్రమణకు గురైంది. కొత్తగా ఏ తహశీల్దార్ వచ్చిన అక్కడ పనిచేస్తున్న సిబ్బంది అంతా తామే అన్నట్లుగా వ్యవహరించి భూ కబ్జాదారుల నుండి లక్షల రూపాయలు అమ్ముడుపోయి రాత్రికి రాత్రే వందల ఎకరాలు ఆన్ లైన్ చేసి కబ్జాదారులకు కట్టపెట్టారన్నారు. గ్రామపంచాయతీలకు సంబంధం లేని వ్యక్తులకు కూడా ఆన్ లైన్ చేసి పట్టా పాస్బుక్కులు ఇప్పించిన ఘనత మఠం

రెవెన్యూ అధికారులదే అని ఆయన పేర్కొన్నారు. రేకలకుంట గ్రామపంచాయతీలో 100 ఎకరాలు కబ్జాకు గురైందని పత్రికలో వస్తే పరిశీలన చేసిన ఆర్డీవో ఇంతవరకు ఆక్రమణదారులపై చర్యలు తీసుకోలేదన్నారు. నాగిశెట్టి పల్లె గ్రామపంచాయతీలో జాతీయ రహదారి వేయడంతో రోడ్డుకు ఇరువైపులా ఉన్న భూములు అధిక సంఖ్యలో రేట్లు రావడంతో ఆ భూములపై కన్నేసిన భూకబ్జాదారులు రెవెన్యూ అధికారులకు ముడుపులు చెల్లించి దొంగ రికార్డులు సృష్టించి అక్రమంగా ఆన్లైన్ చేసుకొని అమ్ముకుని సొమ్ము చేసుకుంటున్నారు. దీనికి రెవెన్యూ అధికారులు వంత పాడుతున్నారు. దిరసవంచ గ్రామ పంచాయతీలో కొండలను సైతం వదలకుండా భూ ఆక్రమణదారులు చదును చేశారు. సోమిరెడ్డిపల్లె గ్రామపంచాయతీలో చీటీపాయు భూముల్లో ఎస్సీలకు అసైన్మెంట్లో పట్టా పాస్బుక్కులు ఇచ్చారన్నారు. చౌదరివారిపల్లె గ్రామపంచాయతీలో ఎస్సీలకు పట్టా పాస్ బుక్లు అయితే ఇచ్చారు. కానీ ఇంతవరకు ఆ పట్టాలకు సంబంధించిన భూమిని చూపించడంలో రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారు. మల్లేపల్లి, ముడమాల, నాగిశెట్టిపల్లె, రేకలకుంట గ్రామపంచాయతీలో జాతీయ రహదారి కి భూముల కేటాయింపుల్లో భారీగా అవినీతి అక్రమాలు జరిగాయన్నారు. భూముల్లో మొన్న జరిగిన బదిలీకి ముందు పనిచేసిన విఆర్వోలు, సర్వేయర్లు కీలక పాత్ర పోషించారని వారి పైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

ప్రభుత్వ పాఠశాల వద్ద ట్రాన్స్ఫార్మర్ వద్దని గ్రామస్తుల ఆందోళన

విశాలాంధ్ర-రామసముద్రం : అంగన్వాడి ప్రభుత్వ పాఠశాల వద్ద గ్రామానికి వచ్చే విద్యుత్తు ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయ వద్దంటూ సోమవారం మండలంలోని చొక్కాడ్లపల్లి పంచాయతీ పురాండ్లపల్లి గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ అంగన్వాడి ప్రభుత్వ పాఠశాల ఒకే చోట ఉన్నాయని వాటి ముందు భాగంలో ట్రాన్స్ఫార్మర్ ఏర్పా టు చేస్తే పిల్లల పరిస్థితి ఏంటి అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై ఇప్పటికే విద్యుత్ శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లా మని అయినా విద్యుత్ శాఖ అధికారులు స్పందించలేదని మండిపడ్డారు. ఇప్పటికైనా అన్నమయ్య జిల్లా విద్యుత్ శాఖ ఉన్నతాధి కారులు స్పందించి పాఠశాల ముందు కాకుండా వేరొక చోట ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.

విద్యార్థినిపై లైంగిక దాడి ..సబ్ కలెక్టర్, పోలీసులకు ఫిర్యాదు

విశాలాంధ్ర- మదనపల్లె : సెలవు రోజు కావడంతో వ్యవసాయం పొలం వద్దకు వెళ్లి ఆవులను మేపుకుంటున్న ఎనిమిదవ తరగతి విద్యార్థినిపై స్థానికంగా ఉన్న ఓ వ్యక్తి లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఈ సంఘటన సోమ వారం ఆలస్యంగా వెలుగు చూసింది. దీం తో విద్యార్థి తల్లిదండ్రులు సబ్ కలెక్టర్కు, తాలూకా పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితులు తెలిపిన వివరాల మేరకు.. మద నపల్లె మండలం, మాలేపాడు పంచాయతీ దేవలంపల్లికి చెందిన దంపతుల కుమార్తె మదనపల్లె పట్టణంలో ఓ ప్రైవేటు స్కూల్లో ఎనిమిదవ తరగతి చదువుతోంది. రెండో శనివారం పాఠశాలకు సెలవు కావడంతో ఆవులను పట్టుకుని పొలం వద్దకు వెళ్లింది. ఈ సమయంలో సమీపంలోని కొనభేన్లు అనే గ్రామానికి చెందిన నరసింహులు అనే వ్యక్తి ఒంటరిగా ఉన్న విద్యార్థినిని గమనించాడు. దీంతో శబ్దం చేయకుండా మెల్లగా అక్కడికి వెళ్లి, విద్యార్థి నోరు అదిం పెట్టి, చెట్లు పొదలలోకి తీసుకెళ్లి అత్యాచారం చేశాడు. ఎవరికైనా చెప్పావంటే చంపేస్తానని బెది రించి అక్కడి నుంచి వెళ్లిపోయాడు. దీంతో ఇంటికి వెళ్ళిన విద్యార్థి చప్పుడు చేయకుండా ఓచోట పడుకుంది. తల్లిదండ్రులు ప్రశ్నిస్తే, నీరసంగా ఉందని, పడుకుంటానని చెప్పిం ది. దీంతో వాళ్లు చాలా రోజుల తర్వాత పొలానికి వెళ్లడంతో అలసిపోయి ఉంటుందని భావించి మిన్నుకుండిపోయారు. ఆదివారం తెల్లవారుజామున సైతం బాలిక మెత్తగా ఉండటంతో తల్లి ప్రశ్నించి, పరిశీలించగా ఒళ్లంతా రక్తస్రావమై ఉంది. విషయాన్ని కాస్త గట్టిగా అడగడంతో దుఃఖంతో జరిగిన ఘోరాన్ని చెప్పుకొచ్చింది. దీంతో తల్లిదం డ్రులు హుటాహుటిన బిడ్డను మదనపల్లె జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. అనంతరం తాలూకా పోలీసులకు ఫిర్యాదు చేశారు. దర్యాప్తు ప్రారంభించిన తాలూకా పోలీసులు సోమవారం నిందితున్ని అదుపు లోకి తీసుకున్నారు. పూర్తిస్థాయిలో దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు. సోమవారం బాలిక తల్లిదండ్రులు సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణిని కలిసి జరిగిన ఘోరాన్ని చెప్పు కున్నారు. స్పందించిన సబ్ కలెక్టర్ బాధితు రాలికి ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన చిక ిత్సలు అందించేలా చర్యలు తీసుకున్నారు. పోలీసు అధికారులతో సంప్రదించి మాట్లాడి, వెంటనే నిందితుడిపై కఠిన చర్యలు తీసు కోవాలని ఆదేశాలు జారీ చేశారు. కాగా నిందితుడికి భార్య, నలుగురు పిల్లలు ఉండడం గమనార్హం.

కడప మున్సిపల్ హెల్త్ ఆఫీసర్గా ఎస్. రమేష్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరపాలక సంస్థ ఎంహెచ్ఓ గా డాక్టర్. ఎస్.రమేష్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. కడప డిఎం అండ్ హెచ్ ఓ లో డిస్ట్రిక్ట్ ప్రోగ్రాం ఆఫీసర్ గా పని చేస్తున్నారు. డైరెక్టరేట్ ఆఫ్ హెల్త్ ఆదేశాల మేరకు హెల్త్ ఆఫీసర్గా బాధ్యతలు స్వీ కరించారు. బాధ్యతలు స్వీకరించిన అనం తరం డాక్టర్.ఎస్ రమేష్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధులపై దృష్టి సారించి మందస్తు నివారణ చర్యలు చేపడతామన్నారు. కడప లో 50 డివిజన్లు ఉన్నాయని తెలిపారు. 1241 మంది పారిశుద్ధ్య కార్మికులు పని చేస్తున్నారని తెలిపారు.కమిషనర్ మనోజ్ రెడ్డి, ఇతర అధికారులు, సిబ్బంది సహకారంతో కడపను క్లీన్, గ్రీన్ నగరంగా తీర్చిదిద్దామన్నారు.

పేదలకు వరం సీఎం సహాయక నిధి:ఎమ్మెల్యే చైతన్య రెడ్డి

విశాలాంధ్ర-చెన్నూరు : కమలాపురం నియోజకవర్గంలో ముఖ్యమంత్రి సహాయక నిధి కింద సుమారు రూ.41 లక్షలను బాధితులకు ఎమ్మెల్యే కృష్ణ చైతన్య రెడ్డి, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్తా నరసి హారెడ్డి రెడ్డిలు పంపిణీ చేశారు. సోమవారం కమలాపురం పార్టీ కార్యాలయంలో బాధి తులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీకే దిన్నె మండలం కొప్పర్తికి చెందిన ఉత్తరారెడ్డికి రూ.10 లక్షలు అందినట్లు తెలిపారు. నియోజక వర్గం మొత్తం 42 మంది బాధితులకు రూ.41,92,588 పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్య క్షుడు కల్లూరు విజయభాస్కర్ రెడ్డి, లేవాకు నాగేశ్వర్ రెడ్డి, సికె దిన్న కృష్ణారెడ్డి అన్ని మండలాల అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రోడ్డు పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే, ఛైర్మెన్

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : నియోజక వర్గంలోని ఓబులవారిపల్లి మండలంలోని కొర్లకుంట, ఓబులవారిపల్లి ప్రజల ప్రయాణ సౌకర్యం కొరకు కొర్లకుంట నుంచి ఓబుల వారిపల్లి టౌన్ కు పోవడానికి షార్ట్ కట్ రహదారి నిర్మాణ పనులను సోమ వారం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్, కడప కుడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మన్ టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జి ముక్కా రూపానందరెడ్డి ప్రారంభించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. షార్ట్ కట్ గ్రావెల్ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభిం చడం వలన స్థానిక ప్రజలు ఎమ్మెల్యేని, ఛైర్మెన్ను ప్రశం సించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ దశల వారీగా గ్రావెల్ రోడ్డును తారు రోడ్డుగా అభివృద్ధి చేసి ప్రజల ప్రయాణ సౌకర్యాలను సులభతరం చేస్తామన్నారు. రహదారి పనులు పూర్తయితే ప్రయాణ సమయం కూడ తగ్గి పోతుందని ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. అభివృద్ధి పనులకు సీఎం నారా చంద్రబాబు, ఉప ముఖ్య మంత్రి పవన్ సహాయ సహకారాలు అంది స్తామని హామీ ఇచ్చారన్నారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీ నెరవేరుస్తామన్నారు. నియోజకవర్గంలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతు న్నాయన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ నాయకులు సింగమాల విశ్వ నాథ రెడ్డి, మహేంద్ర రెడ్డి, మల్లిఖార్జున రెడ్డి, బత్తిన వేణుగోపాల్ రెడ్డి, చింతారెడ్డి గుండాల్ రెడ్డి,రంగనాథ్ తదితరులు పాల్గొన్నారు.

అందరి సహకారంతో ఎయిడ్స్ రహిత సమాజం నిర్మిద్దాం

విశాలాంధ్ర-రాయచోటి:సమాజంలో అందరి సహకారంతో ఎయిడ్స్ వ్యాధి పారదోలి ఎయిడ్స్ రహిత సమాజం నిర్మిద్దామని ప్రజా చైతన్య సేవా సంఘం ప్రాజెక్టు మేనేజర్ టి.స్వాతి పిలుపు నిచ్చారు. రాయచోటి పట్టణంలోని భారతి విద్యా మందిర్ హైస్కూల్లో సోమవారం ఎయిడ్స్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తమ సంస్థ ఆధ్వర్యంలో ఎయిడ్స్ వ్యాధి, సుఖ వ్యాధుల పట్ల ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. హెడ్మాస్టర్ ఆనంద రెడ్డి మాట్లాడుతూ ఎయిడ్స్, క్షయ, సుఖ వ్యాధులు పట్ల ప్రజల్లో అవగాహన సదస్సులు నిర్వహించడం ద్వారా సమాజంలోని ప్రజలందరికీ దోహదపడతా యని ఆయన తెలిపారు. ఈ కార్య క్రమంలో ఏఎన్ఎం ప్రవీణ, ఉపా ధ్యాయులు శోభ, నాగవేణి, ఓఆర్ డబ్ల్యు చంద్రకళ, పి.ఈ శ్వేత, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మట్టిలో మాణిక్యం.. తిరుపతి రామాంజనేయులు మ్యాథమెటిక్స్ ఉద్యోగం

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : మండల పరిధిలోని అనంతపురం గ్రామపంచాయతీ వడ్డెవల్లికు చెందిన తిరుపతి గంగన్న తిరుపతి గంగులమ్మ కుమారుడు తిరుపతి రామాంజనేయులు ఈ సంవత్సరం జూన్లో నిర్వహించిన మెగా డీఎస్సీ పరీక్షలో స్కూల్ అసిస్టెంట్ మ్యాథమాటిక్స్ ఉపాధ్యాయ ఉద్యోగం సాధించారు. తిరుపతి రామాంజనేయులు ఒక మధ్యతరగతి కుటుంబం పుట్టి, మొదటి తరగతి నుంచి పదవ తరగతి వరకు ప్రభుత్వ పాఠశాలలో, ఇంటర్మీడియట్ కాకతీయ జూనియర్ కళాశాల, డిగ్రీ ఎస్.వి.డి.సి కళాశాల, ఎం.ఎస్.సి యోగివేమన విశ్వవిద్యాలయంలో, బి.ఎడ్. పుష్పగిరి కళాశాలలో విద్యను అభ్యసించి 2012 వ సంవత్సరంలో ఎంఈవో కార్యాలయంలో ఎం.ఐ. ఎస్. కో ఆర్డినేటర్ గా పని చేస్తూ జీవనాన్ని కొనసాగించేవాడు. అయితే ఎప్పుడెప్పుడా డీఎస్సీ అని ఎదురు చూసి జూన్లో నిర్వహించిన మెగా డీఎస్సీలో ఉమ్మడి కడప జిల్లా 12వ ర్యాంక్ను కైవసం చేసుకొని స్కూల్ అసిస్టెంట్ మాథెమాటిక్స్ ఉద్యోగాన్ని పొందారు. ఈ సందర్భంగా తిరుపతి రామాంజనేయులు ఉద్యోగం సాధించడం పట్ల తల్లిదండ్రులు గంగులమ్మ, గంగన్న, గ్రామస్తులు, ఎంఈవో కార్యాలయ సిబ్బంది తదితరులు సంతోషం వ్యక్తం చేశారు.

కడప రిమ్స్ పీజీ వైద్య విద్యార్థుల ప్రతిభ

పెథాలజీ పీజీ వైద్య విద్యార్థికి మొదటి బహుమతి

విశాలాంధ్ర-కడప : కడప నగర శివారులోని ప్రభుత్వ వైద్య కళాశాల (రిమ్స్) లో పీజీ చేస్తున్న ఇద్దరు వైద్య విద్యార్థులకు వివిధ కేటగిరీలలో బహుమతి వచ్చింది. సోమవారం తమ చాంబర్లో ప్రిన్సిపాల్ టీ.జమున ప్రత్యేకంగా అభినందించారు. బి కర్నూలు ప్రభుత్వ వైద్య కళాశాలలో ఈనెల 12, 13, 14 తేదీల్లో జరిగిన ఏడవ ఏపిఎం ఏపీ స్టేట్ కాన్ఫరెన్స్లో కడప ప్రభుత్వ వైద్య కళాశాల పెథాలజీ మొదటి సంవత్సరం పీజీ విద్యార్థిని డాక్టర్ వి జె ఆర్ష తమ గైడ్ ప్రొఫెసర్ డాక్టర్ డి కళ్యాణి మార్గదర్శకత్వంలో ప్రజెంట్ చేసిన పోస్టర్ ప్రజెంటేషన్కు మొదటి బహుమతి లభించింది. ఈ బహుమతిని అందుకున్న డాక్టర్ వీ జె హర్షను కడప వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జమున అభినందించారు. బి మంగళగిరి ఎయిమ్స్లో సెప్టెంబర్ 13,14 తేదీలలో ఏపీ ఏ ఆర్ఓఐసిఓఎన్ బి2025 రాష్ట్ర రేడియేషన్ ఆంకాలజిస్టుల సదస్సులో కడప ప్రభుత్వ వైద్య కళాశాల చెందిన ద్వితీయ సంవత్సరం రేడియేషన్ ఆంకాలజిస్ట్ పోస్ట్ గ్రాడ్యుయేషన్ విద్యార్థిని డాక్టర్ బి సుధేష్ణ వారి గైడ్ డాక్టర్ ప్రవీణ మార్గదర్శకత్వంలో చేసిన ప్రాజెక్టుకు ద్వితీయ బహుమతి అందుకున్నారు. ఈ బహుమతి అందుకున్న డాక్టర్ సుధేష్ణకు కడప వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జమున అభినందనలు తెలియజేశారు.

మాటు వేసి.. మహిళపై వైసీపీ నేతల పైశాచిక దాడి..

విశాలాంధ్ర -రాజంపేట: ఓ మహి ళపై పైశాచిక దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన సంఘటన సోమవారం వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే రాజంపేట మండల కేంద్రం లోని పెద్దకారంపల్లి గ్రామపంచా యతీలో చెంచు కాలనీలో నివాసం ఉన్నటువంటి సింగనమైన చిరంజీవి భార్య అలివేలు (20) ఆదివారం రాత్రి అన్నమయ్య నగర్లో ఉన్నటువంటి దుకాణానికి వచ్చింది. కావాల్సిన వస్తువులు తీసుకొని తిరిగి ఇంటికి వెళు తుండగా మార్గమధ్యంలో కాపు కాచి అన్నమయ్య నగర్కు చెందిన వైసిపి నాయకులు రాగే చౌదయ్య, వీరితో పాటు మరొకరు పైశాచికంగా దాడి చేశారు. దీంతో తలకు తీవ్ర గాయమైంది. వెంటనే మున్నూరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది.గాయపడిన మహిళ అలివేలును రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి వైద్యం కోసం తీసుకొచ్చామని సింగనమైన సుబ్రహ్మణ్యం మీడియాకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా అని చూడకుండా ఎక్కడపడితే అక్కడ కాళ్లతో తన్ని తీవ్రంగా గాయపరిచారు అన్నారు. ఈనెల 1వ తేదీన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బోయినపల్లి పర్యటనకు రావడంతో దారి పొడుగునా టీడీపీ జెండాలు కట్టడంతో దీనిని ఓర్చుకోలేక వైసిపి నాయకులు దాడికి పాల్పడినట్లు కుటుంబ సభ్యులు తెలియజేశారు. అంతేకాకుండా గత వైసిపి ప్రభుత్వంలో మాపై అక్రమంగా 18 కేసులు పెట్టించారన్నారు. దీంతో ఒకవైపు కుటుంబాన్ని పోషిస్తూనే.. మరోవైపు కోర్టు చుట్టూ తిరుగు తున్నా మని ఆవేదన వ్యక్తం చేశారు. వైసిపి ముఖ్య నాయకులు తమ బంధువుల చేత నుండి దాడులకు ప్రేరేపిస్తున్నారన్నారు. అధికారులు స్పందించి దాడికి పాల్పడిన వారిపై కేసు నమోదు చేసి న్యాయం చేయాలని కోరుతున్నారు.

ఘనంగా శివపార్వతుల కల్యాణోత్సవం

విశాలాంధ్ర-పెద్దతిప్ప సముద్రం: మండల కేంద్రమైన పిటిఎంలో కొలువైన పార్వతీ సమేత స్వామి ఆలయంలో కళ్యాణోత్సవం సోమవారం నగరం పట్టాభి రామయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వేణుగోపాల శర్మ ఎం ఎస్ శేషాచలం వేద పండితులు కల్యాణోత్సవం జరిపించారు. శివపార్వతులను ప్రత్యేక అలంకరణ చేశారు. భక్తులకు తీర్థప్రసాదాలు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

రేపు విశ్వకర్మ మహర్షి జయంతి వేడుకలు :పోతుగుంట

విశాలాంధ్ర -రాజంపేట : పంచవృత్తుల ఆది ప్రేరణ విశ్వకర్మ మహర్షి జయంతి వేడుకలను రాజంపేట బిజెపి కార్యాలయంలో నిర్వహించడం జరుగుతుందని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నంద్యాల జిల్లా ఇంచార్జ్ పోతు గుంట రమేష్ నాయుడు అన్నారు. సోమవారం రాజంపేట లోని బిజెపి కార్యాలయంలో సెప్టెంబర్ 17వ తారీఖున విశ్వకర్మ జయంతి సందర్భంగా సృష్టి అనే కార్యక్రమం పేరుతో అమరావతి రాజధాని శంకుస్థాపన చేసిన స్థలంలో పెద్ద ఎత్తున సభ చరిత్ర ప్రదర్శన ఉత్పత్తుల ప్రదర్శన చరిత్రకారుల స్మరణ కార్యక్రమానికి సంబంధించి కరపత్రాలను ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పట్టుపోగుల ఆది నారాయణ ఆధ్వర్యంలో విడుదల చేయడం జరిగిందన్నారు. పోతు గుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ విజయవాడలో సెప్టెంబర్ 17వ జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పట్టుపోగుల ఆదినారాయణ బిజెపి సీనియర్ నాయకులు హిమగిరి యాదవ్, పట్టణ ప్రధాన కార్యదర్శి ఎన్.గిరీష్, విశ్వబ్రాహ్మణ నాయకులు వడ్ల ప్రభాకర్ ఆచారి, కాకర్ల సురేష్ ఆచారి, నామూరు శోభన ఆచారి, విశ్వరూప ఆచారి, లోకేశ్వరాచారి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధే లక్ష్యం : సూర్యనారాయణ రెడ్డి

విశాలాంధ్ర- అట్లూరు: ప్రజల ఆరోగ్యరక్షణే ధ్యేయంగా ముఖ్యమంత్రి ప్రకటించిన ఉచిత ఆరో గ్య బీమా నిర్ణయంపై దేశవ్యాప్తంగా హర్షాతిరేకాలు వ్యక్తమవతున్నాయని ఉమ్మడి కడప జిల్లా డీసీసీబ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి చెప్పారు. సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ మంచి ఆలోచనతో అంద రికీ ఆరోగ్యం.. అందరికీ సంక్షేమం... అంతిమంగా రాష్ట్రాభివృద్ధే తమ ధ్యేయమని కూటమి ప్రభుత్వంతెలియచేసిందన్నారు.అనారోగ్యసమస్యలు.. అంతు చిక్కని వ్యాధులతో ప్రజలు ఎదుర్కొనేఇబ్బందులకు ముఖ్యమంత్రి చంద్రబాబు శాశ్వత ముగింపు పలికారనే చెప్పాలన్నారు. రాష్ట్రంలోని 1.63కోట్ల కుటుంబాలకు ఉచిత ఆరోగ్య బీమా అందించాలన్న ప్రభుత్వ ఆలోచన గొప్ప స్ఫూర్తిదాయకమన్నారు. రూ.2.5 లక్షల వరకు నగదు రహిత ఉచిత వైద్య సేవలతో పేద, మధ్యతరగతి వర్గాలు ఎనలేని లబ్ధి పొందుతాయని, ఆరోగ్య సమస్యలకు వెచ్చించే డబ్బును ఆదా చేసుకోవడం ద్వారా, తమ కుటుంబాల బాగుకు అవసరమైన ఇతరత్రా పొందుతాయని తెలిపారు.

అర్హులైన పేదలకు న్యాయం చేస్తాం

చెరువులో గృహాలను తొలగించం :ఆర్డిఓ చంద్రమోహన్

విశాలాంధ్ర - బద్వేలు : అర్హులైన పేదలందరినీ గుర్తించి వారికి తగిన న్యాయం చేసేందుకు తమ వంతు ప్రయత్నం చేస్తామని, బలవంతంగా చెరువు తట్టు లో ఉన్న గృహాలను తొలగించమని ఆర్డిఓ చంద్రమోహన్ తెలిపారు, బద్వేలు పోరుమామిళ్ల బైపాస్ రోడ్ లో సోమవారం ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో నాగుల చెరువుకు సంబంధించిన భూమిలో ఉన్న నిర్మాణాలను అప్పటి అధికారులు తొలగించిన విషయాన్ని గుర్తు చేశారు.చెరువు టట్టులో తొలగించిన స్థలంలో మరో మారు తాత్కాలిక గృహాలను నిర్మింప చేసుకోవడం జరిగిందన్నారు.బద్వేలు తహసిల్దారు ఉదయభాస్కర్ రాజు మాట్లాడుతూ గోపవరం బద్వేలు మండలాలకు సంబంధించిన భూమి నాగల చెరువులో భాగమై ఉంది అన్నారు. ప్రజలకు ఎటువంటి అన్యాయం జరగకుండా తగిన న్యాయం చేసి ఆదుకోవాలని అధికారులను సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్ కోరారు.

వక్ఫ్ చట్టసవరణ బిల్లుకు వ్యతిరేకంగా పోరాటం :అంజాద్ భాష

విశాలాంధ్ర-కడపకార్పొరేషన్ : రాష్ట్రంలో మైనారిటీల హక్కుల సంరక్షణ కోసం వైసిపి ముందుండి పోరాడుతుదని వక్ఫ్ చట్టసవరణ బిల్లుకు వ్యతిరేకంగా పోరాటం చేస్తామని మాజీ ఉప ముఖ్యమంత్రి అంజాద్ భాష తెలిపారు. సోమవారం కడప నగరంలోని మాజీ డిప్యూటీ సీఎం క్యాంపు కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ వక్ఫ్ సవరణ చట్టంపై సుప్రీమ్ కోర్టును ఆశ్రయించారన్నారు.పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టిన బిల్లుకు అన్ని పార్టీలు మద్దతు తెలిపాయి. వైసీపీ వ్యతిరేకంగా ఓటు వేసిందన్నారు.హక్కులను కాలేరాసే విధంగా ఉందని బిల్లును వ్యతిరేకించారు. మెజారిటీ సభ్యులు ఉండ టంతో బిల్లును ఆమోదించుకున్నారని తెలిపారు.దీంతో సుప్రీంకోర్ట్ ను ఆశ్రయించడం జరిగింది..స్టే ఇవ్వలేమని తెలిపిందన్నారు. పూర్తిగా ఉపశమనం కలిగించే విధంగా మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వడం సంతోషంచదగ్గ విషయం అన్నారు. సమస్యలు తలెత్తినప్పుడు వాటిని పరిష్కరించేందుకు కలెక్టర్‌లకు సర్వధికారాలు ఇచ్చారన్నారు. అధికార పార్టీకి అనుకూలంగా కలెక్టర్లు వ్యవహరించే అవకాశం ఉన్నందున దీన్ని మేము వ్యతిరేకించామన్నారు. ముస్లింలకు ఈ చట్ట సవరణ విఘాతం కలిగిస్తుందని భావించామన్నారు. భవిష్యత్ లో కూడా న్యాయ పోరాటానికి కూడా వెనుకాడే ప్రసక్తే లేదన్నారు. మైనారిటీలను టీడీపీ పూర్తిగా విస్మరిం చింది చట్ట సవరణ బిల్లుకు జనసేన టీడీపీ మద్దతు ఇచ్చాయి. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ఇద్దరు మైనార్టీలను విస్మరించారు. నమ్మించి మోసం చేసిన చంద్రబాబు, లోకేష్..హక్కులను కాలేరాసే విధంగా చట్ట సవరణ బిల్లుకు ఆమోదం తెలి పారన్నారు.ఈ కార్యక్రమంలో నగర మైనారిటీ అధ్యక్షులు కార్పొరేటర్ మహమ్మద్ షఫీ, మైనార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అలీ అక్బర్, మైనార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి చాక్లెట్ గౌస్, రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి షఫీ, రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యదర్శి రాయల్ బాబు,కార్పొరేటర్లు జిలాన్, అరిఫుల్లా, మైనార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి జమీల్, నార్త్ జోన్ ప్రధాన కార్యదర్శి పవర్ అల్తాఫ్, నగర కార్యదర్శి మాస్టర్ అహ్మద్, నాయకులు అతావుల, అక్బర్ అలీ, ఫారూఖ్, తదితరులు ఉన్నారు.

లైసెన్స్ డ్రైవర్‌కు షరతులు లేకుండా హామీలు అమలుపరచాలి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు లైసెన్స్ కలిగిన ప్రతి ఒక్క డ్రైవర్ కు ఎటువంటి షరతులు లేకుండా హామీలు అమలుపరచాలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోరమామిళ్ల సుబ్బరాయుడు, ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఏఐటియుసి అనుబంధం ప్రొద్దుటూరు పట్టణ ప్రధాన కార్యదర్శి వై.హరి లు డిమాండ్ చేశారు. ఆటో కార్మికులకు పెన్షన్‌తో కూడిన సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని గత ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ 21, 31 నీ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సోమ వారం ఆటో కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఏపీ ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఏఐటియుసి అనుబంధం రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా ప్రొద్దుటూరు పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో ప్రొద్దుటూరు పట్టణ సమితి ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల వాగ్దానంలో లైసెన్స్ కలిగిన ప్రతి ఒక్క డ్రైవర్‌కు వాహన మిత్ర అమలు చేస్తామని మాట ఇచ్చారని, ఇప్పుడేమో ఓనర్ కమ్ డ్రైవర్ కు మాత్రమే ప్రభుత్వం అంటున్నారు. ప్రభుత్వం అధికారంలోకీ వస్తే సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి దాని ద్వారా ప్రతి డ్రైవర్‌కు సంక్షేమ పలాలు అందిస్తామని కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చిందని, చంద్రన్న బీమా ఐదు లక్షల నుండి పది లక్షలు పెంచుతామని, అలాగే డ్రైవర్లకు నాలుగు లక్షలు లోను ఐదు శాతం రాయితీతో ఇస్తామన్నారు. థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్ తగ్గించాలని, సంక్షేమ బోర్డు నుండి 60 సంవత్సరాల నిండిన డ్రైవర్ కు పెన్షన్ సదుపాయం కల్పించాలని, పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను తగ్గించాలని ఆటో కార్మికులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఎం.శీను , ఏ.బాబు, హుస్సేన్ భాష, ఆదినారాయణ, దస్తగిరి, లింగన్న, పీరా, ఖాదర్ బాషాలు పాల్గొన్నారు.

పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు వేయించాలి

విశాలాంధ్ర -రాజంపేట: పాడి రైతులు పశువులకు తప్పనిసరిగా గాలికుంటు వ్యాధి టీకాలు వేయించాలని పశు వైద్య సహాయ సంచాలకులు డాక్టర్ కే.ప్రతాప్ తెలిపారు. గాలికుంటు వ్యాధి నివారణ కార్యక్రమంలో భాగంగా సోమవారం పశుసంవర్ధక శాఖ ఉపసం చాలకులు వై.విజయ భాస్కరరావు ఆధ్వర్యంలో మండల పరిధిలోని ములక్కాయలపల్లి, పట్టణ పరిధిలోని నూనె వారి పల్లెల్లో పశువులకు గాలికుంటు వ్యాధి టీకాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సంద ర్భంగా సహాయ సంచాలకులు డాక్టర్ కే.ప్రతాప్ మాట్లాడుతూ సోమ వారం సుమారు 284 పశువులకు టీకాలు వేయడం జరిగిందన్నారు. ఈనెల 15వ తేదీ నుండి అక్టోబర్ 15వ తేదీ వరకు ఈ గాలికుంటు వ్యాధి టీకాల కార్యక్రమం నిర్వహించబడుతుందని, పాడి రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్య క్రమంలో టిడిపి పార్లమెంటరీ మహిళా అధ్యక్షురాలు కే.అన సూయమ్మ, చెర్లోపల్లి పశు వైద్యాధికారిణి కే.భాగ్యవతి, జూనియర్ వెటర్నరీ అధికారి ఎం.వరదయ్య, ఎల్.ఎస్.ఏ మణి, ఎల్.హె.చ్ ఏ ప్రియాంక, రాజేంద్ర, పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పూర్తి చెల్లింపులయ్యాకే ఎగ్జిబిషన్ నిర్వహణకు అనుమతి :కాంగ్రెస్ ఇంచార్జ్ ఇర్ఫాన్ భాష

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు పురపాలక సంఘం పరిధిలో దసరా సందర్భంగా ఏర్పాటు చేస్తున్న ఎగ్జిబిషన్ వేలంపాటలో దక్కించుకున్న గుత్తేదారుడు పూర్తిగా చెల్లింపులు చేశాకే కమిషనర్ ఎన్ఓసి విడుదల చేయాలని ప్రొద్దుటూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఎస్ ఇర్ఫాన్ భాష పేర్కొన్నారు. మునిసిపాలిటీకి రావలసిన పాత బకాయిలు. 2015వ సంవత్సరంలో 3,96,400, 2016లో 3,13,190, 2017లో 2,00,000, 2018లో 4,75,000, 2019లో 8,02,480, 2020లో కోవిడ్ కారణంగా లీజుకు ఇవ్వలేదని, 2021లో 7,10,000, 2022లో 30,06,000, 2023లో 5,66,000, 2024లో 31,50,000 రూపాయలు అని ఈ విషయమై ఇర్ఫాన్ బాష పత్రికా ప్రకటన విడుదల చేశారు. గతంలో ఎన్నోసార్లు ఎగ్జిబిషన్ గుత్తేదారులు చెల్లించవలసిన సొమ్మును కొంతవరకు చెల్లించి మిగిలిన బకాయిలను ఎగ్గొట్టిన వైనాన్ని ఆయన గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో మున్సిపల్ పాలకమండలి సవరిస్తూ చేసిన గెజిట్ ప్రకారం ఎగ్జిబిషన్ వేలంపాటలో దక్కించుకున్న గుత్తేదారుడు పూర్తిగా చెల్లించిన తర్వాతే ఎన్ఓసి విడుదల చేయాలని మున్సిపల్ కమిషనర్‌ను కోరారు. ఒకవేళ గుత్తేదారులు పూర్తిగా చెల్లింపులు చేయకపోయినా కమిషనర్ ఎన్ఓసి విడుదల చేస్తే పూర్తి బాధ్యత కమిషనర్ దేనని గుత్తేదారుడు ఎగ్గొట్టిన బకాయి సొమ్మును కమిషనర్ చెల్లించవలసి ఉంటుందని ఆయన హెచ్చరించారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు ఈ విషయంపై ప్రత్యేక దృష్టి పెట్టి గతంలో లాగా బకాయిలు పడకుండా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

రాజంపేట ఇంచార్జ్ చమర్తికి గజమాలతో ఘన స్వాగతం

విశాలాంధ్ర-సుండుపల్లె : టీడీపీ నూతన రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు గజమాలతో స్వాగతం పలికారు. అనంతరం ర్యాలీగా సుండుపల్లె మండల టీడీపీ నాయకులు ఆధ్వర్యంలో అట్టహాసంగా నిర్వహించారు. ఇంచార్జ్ నియామకం అనంతరం మొదటి సారి సుండుపల్లెకు వచ్చిన సందర్భంగా ఆంజనేయ స్వామి ఆలయంలో తేదేపా ఇంచార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు తేదేపా భాజపా జనసేన నాయకులతో కలిసి పూజలు చేశారు. అనంతరం ఓపెన్ టాప్ జీపులో టీడీపీ మండల ప్రధాన నాయకులతో కలిసి ర్యాలీ ప్రారంభించారు.అనంతరం బస్టాండ్ సమీపంలో టీడీపీ యువ నాయకులు క్రెన్ సహాయంతో బారీ గజమాలతో శాలువతో సన్మానించారు.బస్టాండ్ కూడలి వద్ద భాజపా నాయకులు భాజపా కండువాలు టోపీల తో సన్మానిస్తు స్వాగతం పలికారు. అనంతరం రైస్ మిల్ వద్ద మైనారిటీ నాయకులు జగన్మోహన్ రాజును సన్మానించారు. ర్యాలీలో మండల తేదేపా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి రెడ్డెప్ప, ప్రసాద్ రాజు, నాయకులు క్లస్టర్ ఇంచార్జ్ శివకుమార్ నాయుడు, శివరాం నాయుడు, సురేష్ నాయుడు, మాజీ ఎంపిటిసి మోహన్ బాబు,బెళ్ళాల రమణ, చంద్ర మౌళి, శివరామ క్రిష్ణ, లతో పాటు మండలంలోని నాయకులు కార్యకర్తలువీరబల్లే మండల అధ్యక్షులు భాను గోపాల్ రాజు, ఒంటిమిట్ట జడ్పి టి సి అద్దలూరు ముద్దు కృష్ణా రెడ్డి, పార్టీ నాయకులు కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

ఆదిత్యలో ఘనంగా ఇంజనీర్ల దినోత్సవం

విశాలాంధ్ర-మదనపల్లి :ఇంజనీర్ల దినోత్సవం సందర్భంగా మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతిని స్మరించుకుంటూ ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల, మదనపల్లె, సివిల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా మాజీ చీఫ్ ఇంజనీర్ (పంచాయతీ రాజ్) కె. అమర్నాథ్ రెడ్డి,ఇంజనీర్లు సమాజ నిర్మాణంలో పోషించే పాత్రను ప్రత్యేకంగా గుర్తు చేశారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డా. ఎస్. రామలింగ రెడ్డి, ప్రిన్సిపాల్ డా. పి. రాయడు కలిసి ముఖ్య కె. అమర్నాథ్ రెడ్డిని సన్మానించారు. ప్రాజెక్ట్ ఎక్స్‌పోలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ముఖ్య అతిథి కె. అమర్నాథ్ రెడ్డి, డైరెక్టర్ డా.ఎస్.రామలింగ రెడ్డి, ప్రిన్సిపాల్ డా. పి.రాయడు చేత సర్టిఫికెట్లు, మోమెంటోలు ప్రదానం చేశారు..

నిస్వార్థపరుడు మోక్షగుండం విశ్వేశ్వరయ్య

విశాలాంధ్ర-రాయచోటి:భారతదేశనికి మోక్షగుండం విశ్వేశ్వరయ్య ఇంజనీరుగా నిస్వార్థంగా నిజాయితీగా పని చేశారని శ్రీ సాయి విద్యాసంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం.సుధాకర్ రెడ్డి అన్నారు. రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో భారతరత్న సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య 164వ జయంతి సందర్భంగా ఇంజినీర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలలో సిఎస్ఐ (కంప్యూటర్ సొసైటీ ఆఫ్ ఇండియా) స్టూడెంట్ చాప్టర్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కళ్యాణ్ సర్వేపల్లి, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వి.వెంకటరమణ, ప్రిన్సిపల్ డాక్టర్ వీ.బాలాజీ, కళాశాల విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు.

మిట్స్‌లో ఘనంగా ఇంజనీర్స్ డే వేడుకలు

విశాలాంధ్ర-మదనపల్లె:మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీలో సివిల్ ఇంజనీరింగ్ విభాగం అమెరికన్ సొసైటీ ఆఫ్ సివిల్ ఇంజనీర్స్ వారి ఆధ్వర్యంలో ఇంజనీర్స్ డే వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో రాయళ్ళ విట్టల్ ప్రసాద్ , హంద్రీ నీవా సుజల స్రవంతి సూపరింటెండెంట్ ఇంజనీర్, కళాశాల ప్రిన్సిపాల్ రామనాథన్, అడ్వైసర్ ఆర్ డి డాక్టర్ తులసీరామ్ నాయుడు, సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ దీపాంకర్ రాయ్ లు మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమములో కోఆర్డినేటర్ డాక్టర్ ఠాగూర్ సాయి ప్రియా, విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

మోక్షగుండం విశ్వేశ్వరయ్య జీవితం ఆదర్శం: డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లి: భారతరత్న స్వర్గీయ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జీవితం మనందరికీ ఆదర్శమని మాజీ రాజ్యసభ సభ్యులు డాక్టర్ ఎన్ తులసి రెడ్డి కొనియాడారు. వేంపల్లి కాంగ్రెస్ కార్యాలయంలో సోమవారం విశ్వేశ్వరయ్య 164 వ జయంతిని వేంపల్లి లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్యసభ మాజీ సభ్యులు డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి మాట్లాడుతూ స్వర్గీయ మోక్షగుండం విశ్వేశ్వరయ్య ప్రపంచ ప్రఖ్యాత ఇంజనీర్ అని, బహుముఖ ప్రజ్ఞాశాలి అని ,మహా మేధావి అని ,మేధస్సులో బృహస్పతి వంటి వాడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఉత్తన్న, వెంకటేశు ,బద్రీనాథ్ ,వేమయ్య రాఘవయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎస్సారైటీలో ఘనంగా ఇంజనీర్స్ డే

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: సాయి రాజేశ్వరి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కళాశాలలో సెప్టెంబర్ 15న మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి సందర్భంగా ఇంజనీర్స్ డే ను ప్రిన్సిపల్ డాక్టర్ పాండు రంగన్ రవి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జీఎన్ఎస్ఎస్ ప్రాజెక్టు కడప జయరాం, గౌరవ అతిథిగా డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఇరిగేషన్ డిపార్ట్మెంట్ కడప పి. రాజేష్ లు హాజరయ్యారని కోఆర్డినేటర్ సివిల్ హెచ్ ఓడి చిన్న సురేష్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీలలో డిప్లమా రెండవ సంవత్సరం సివిల్ బ్రాంచ్ విద్యార్థిని ఎల్.వర్షితకు మొదటి బహుమతి, రెండవ బహుమతి సిఎంఈ విద్యార్థిని ఏ.హబీబీ, మూడవ బహుమతి మొదటి సంవత్సరం ఈఈఈ విద్యార్థి ఎన్.దినకరన్ మరియు మోడల్ మేకింగ్ పోటిలలో బీటెక్ సివిల్ విద్యార్థులకు ఫస్ట్, సెకండ్, థర్డ్ బహుమతులను అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ బసిరెడ్డి రాజేశ్వరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వీర కుమార్ రెడ్డి, కరస్పాండెంట్ వీర కళ్యాణ్ రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ ఏ. వెంకటేశ్వర రెడ్డి, హెచ్ఓడీలు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం

విశాలాంధ్ర-బద్వేలు :చింతపుట్టాయాయపల్లిలో సోమవారం రాష్ట్రీయ గోకుల్ మిషన్ పశుసంవర్ధక శాఖ పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 32 గేదెలకు గర్భకోశ వ్యాధుల చికిత్సలు, 27 దూడలకు నట్టల నివారణ మందులు, 13 సాధారణ చికిత్సలు చేశారు. పవన్ కుమార్, లక్ష్మీ నరసయ్య, వెంకటగిరి, ఓబులేసు, నరసింహులు పాల్గొన్నారు.

జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరాలు ప్రారంభం

విశాలాంధ్ర-కడప వైవీయూ : జాతీయ సేవా పథకం ద్వారా సమాజోపయోగ కార్యక్రమాలు నిర్వహించాలని యోగి వేమన విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య పద్మ అన్నారు. యోగి వేమన విశ్వవిద్యాలయం జాతీయ సేవా పథకం యూనిట్- 9 ప్రోగ్రాం ఆఫీసర్ డా.కె.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో చింతకొమ్మదిన్నె మండలం, శివాజీ నగర్లో ఏడు రోజుల ప్రత్యేక శిబిరాలు సోమవారం నుంచి ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కడప జిల్లా సమన్వయకర్త డాక్టర్ వెంకట రామారెడ్డి, కంప్యూటర్ సైన్స్ ఫ్యాకల్టీస్ సి. నారాయణ రెడ్డి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు స్వచ్ఛందంగా పాల్గొన్నారు.

డిఎస్సి స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష్‌లో 3 ర్యాంక్, టీజీటి ఇంగ్లీష్ లో 17వ ర్యాంక్ సాధించిన హేమలత

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు పట్టణంలోని స్థానిక రామేశ్వరానికి చెందిన హేమలత డిఎస్సి స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష్‌లో 3ర్యాంక్, టీజీటి ఇంగ్లీష్‌లో 17వ ర్యాంక్ సాధించింది. తాను 2004లో ఎంఎస్సి బయో టెక్నాలజీ పూర్తి చేశానని, హైదరాబాద్‌లో మెడికల్ కోడింగ్ జాబ్ చేస్తున్న సమయంలో వివాహం నిశ్చయమైంది. మా ఇంటి అవసరాల దృష్ట్యా ఆ జాబ్‌ని కొనసాగించలేక వివాహం అయ్యాక తన భర్త పల్లెటి శ్రీనివాసుల రెడ్డి ప్రోత్సాహంతో బీఈడి చేసి ప్రైవేట్ స్కూల్ టీచర్‌గా పనిచేశానని అన్నారు. 2012 డిఎస్సిలో సైన్స్ సబ్జెక్టుకి అప్లై చేసినప్పుడు డిగ్రీలో తన సబ్జెక్ట్స్ బయోకెమిస్ట్రీ, మైక్రోబయాలజీ కావటం వలన, బోటనీ కానీ జువాలజీ కానీ ఉండాలన్న నియమం వలన అప్లికేషన్ రిజెక్ట్ అయ్యిందని అన్నారు. ఆ తరువాత ఎంఏ ఇంగ్లీష్ చేసి 2018 డిఎస్సీలో 20వ ర్యాంక్ సాధించాను కానీ రెండు పోస్టు ఉండటం వలన జాబ్ రాలేదని పేర్కొన్నారు. తరువాత ఇంటర్ కాలేజీలో ఇంగ్లీష్ లెక్చరర్‌గా పని చేస్తూ 2025 డిఎస్సీకి ప్రయత్నించి స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష్‌లో 3ర్యాంక్, టీజీటి ఇంగ్లీష్‌లో 17వ ర్యాంక్ సాధించడం జరిగిందని తెలిపారు. ఎంఈడి కూడా పూర్తి చేశానని, తనకు ఇద్దరు అబ్బాయిలు అని పెద్దబ్బాయి బీటెక్ ఫస్ట్ ఇయర్, రెండవ అబ్బాయి 9వ తరగతి చదువుతున్నారని అన్నారు. తన భర్త వ్యవసాయం, వ్యాపారం నిర్వహిస్తారని తాను అన్ని బాధ్యతలు నిర్వర్తిస్తూ పట్టుదలతో చదివానని, నా కృషి వెనక నా భర్త ప్రోత్సాహం, మా అమ్మ సహకారం అమితమైనవి అని అన్నారు. చదువు పూర్తి కాగానే లైఫ్ సెటిల్ అవ్వాలని అందరం కోరుకుంటాం..అలా అవ్వకపోయిన ప్రయత్నం చేస్తూ ఉంటే మనం విజయం సాధించవచ్చు అని నిరూపించినందుకు సంతోసిస్తున్నానని అన్నారు.

గిట్టుబాటు ధర లేక కన్నీరు పెడుతున్న రైతులు

విశాలాంధ్ర-రాయచోటి:అన్నమయ్య జిల్లాలోని టమోటా, బొప్పాయి రైతులు ప్రస్తుతం తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, టమోటాకు గిట్టుబాటు ధర లేక రైతులు కన్నీరు మున్నీరవుతున్నారని, మార్కెట్లలో దళారీ వ్యవస్థ కారణంగా రైతులు మోసపోతూ వారి కష్టార్జిత పంటకు సరైన ధర లభించడం లేదని, ఈ పరిస్థితులపై ఆంధ్రప్రదేశ్ కిసాన్ కాంగ్రెస్ వైస్ చైర్మన్ సింగం రామకృష్ణ రెడ్డి, అన్నమయ్య జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాజుల భాస్కర్ తీవ్రంగా ఖండించారు. రైతుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం చూపుతోందని, రైతుల కన్నీరు తుడవాల్సిన బాధ్యతను విస్మరిస్తోందని వారు విమర్శించారు. కనీసం కూలి, రవాణా ఖర్చులు కూడా రాని పరిస్థితి నెలకొందని, రైతులు తాము కష్టపడి పండించిన బొప్పాయి పండ్లను మార్కెట్‌కి తీసుకెళ్లినా అమ్ముడుపోక, రోడ్లమీద వేసేయాల్సి వస్తోందని అన్నారు. మామిడి రైతుల పరిస్థితి కూడా ఇటీవలే చేదు అనుభవాన్ని మిగిల్చింది. ప్రభుత్వం తోతాపూరి మామిడి రకానికి 4 రూపాయలు సబ్సిడీ ఇస్తామని చెప్పినా, ఇప్పటికీ వరకు రైతులకు అందలేదు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర లేకపోవడం వల్ల ఆత్మహత్యల వరకు వెళ్ళే పరిస్థితి తలెత్తుతోందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని, రైతుల సమస్యలను గమనించి, గిట్టుబాటు ధర కల్పించేలా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా కిసాన్ కాంగ్రెస్ చైర్మన్ దుగ్గనపల్లి సురేందర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు రాయచోటి చెన్న కృష్ణ,గిరిబాబు, వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

మండలాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యం

విశాలాంధ్ర - సుండుపల్లె : గత ఐదేళ్ల పాలనలో వైసీపీ ప్రభుత్వం ఎమ్మెల్యేలు అభివృద్ధి చేసిందేమీ లేదని రాష్ట్ర ప్రజలు బుద్ధి చెప్పారని ప్రాంత సమస్యలను అసెంబ్లీలో లేవనిత్యాల్సిన ఎమ్మెల్యేలు అసెంబ్లీకి పోకుండా ప్రతిపక్ష హోదా అడగడం సిగ్గుచేటని టీడీపీ రాజంపేట ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు పేర్కొన్నారు సోమవారం టీడీపీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు కళ్లే రెడ్డెప్ప ఆధ్వర్యంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో ప్రధాన సమస్యలుగా రాయచోటి సుంటుపల్లె డబల్ రోడ్డుతో పాటు ఝరికోన ప్రాజెక్టు సాగునీటి కాలువలకు ప్రతిపాదనను పంపినట్లు తెలిపారు. తొందర్లో టెండర్లు పిలిచి పనులను ప్రారంభించి పూర్తి చేస్తామన్నారు. టీడీపీ కార్యకర్తలే లక్ష్యంగా పనిచేస్తామని కార్యకర్తలకు అండగా ఉంటామన్నారు. రాజంపేట నియోజకవర్గం అన్ని విధాల అభివృద్ధి పథంలో నడిపేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాష్ట్ర రవాణాశాఖ,యోజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లె రాంప్రసాద్ రెడ్డి సహకారంతో అభివృద్ధి చేస్తామన్నారు.

మహిళలకు వైద్య శిబిరాలు

విశాలాంధ్ర-రామాపురం: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ఏర్పాటు చేసిన మహిళల సంపూర్ణ ఆరోగ్యం కోసం ప్రత్యేక వైద్య శిబిరాలను బుధవారం నుంచి అక్టోబర్ 2 వరకు వైద్య శిబిరాలను నిర్వహిస్తారని డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం వైద్య సిబ్బందికి ఆశా వర్కర్లకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యం పై స్వస్ నారి. సశక్తే పరివార్ అభియాన్ మహిళా శక్తివంతమైన కుటుంబం సమగ్రంగా ఆరోగ్య ప్రచారం సేవా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ దివ్యశ్రీ. ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

మెడికల్ కాలేజీలు ప్రజలకే అంకితం చేయాలి

విశాలాంధ్ర-రాయచోటి:ప్రభుత్వ కాలేజీలు ప్రైవేటుపరం చేయకూడదని, ప్రజల సొమ్ముతో నిర్మించిన మెడికల్ కాలేజీలు ప్రజలకే అంకితం చేయాలని వైఎస్ఆర్సిపి రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి సిబ్యాల విజయభాస్కర్ అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పేద ప్రజల కోసం నిర్మించిన మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయడం అన్యాయమని, ప్రజల సొమ్ముతో నిర్మించిన కాలేజీలను పీపీపీ పేరు చెప్పి ప్రైవేటు వాళ్లకు అప్పగించడం ప్రజలు ఎప్పటికీ సహించరన్నారు. బాబు అధికారంలోకి వచ్చి 16 నెలలు గడిచిపోయినప్పటికి చేసింది ఏమీ లేదని, కానీ అన్ని ఆయనే చేసినట్టు తన పచ్చ ఛానల్లో పచ్చ పత్రికల ద్వారా నమ్మబలుకుతున్నారు. బాబు ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేటు వరం చేయడం, ఎంబీబీఎస్ సీట్లకు ఎన్నారై కోట కింద ఏడాదికి 58 లక్షలు ధరలు నిర్ణయించడం అన్నీ బాబు కనుసన్నల్లో జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు శివశంకర్ యాదవ్, బుజ్జి బాబు, నవాజ్ (క్రిష్), ఇసుఫ్ ఖాన్. పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

ఇచ్చిన మాట కోసమే కృష్ణాజలాలు
- పేర్ల పార్థసారథిరెడ్డి

విశాలాంధ్ర-పులివెందుల: ఇచ్చిన మాట కోసమే యర్రబల్లె చెరువుకు కృష్ణాజలాలను అందించామని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారధిరెడ్డి అన్నారు. పులివెందుల మండల పరిధిలోని యర్రబల్లె చెరువు నీటి ప్రవాహాన్ని ఆయన ఆ పార్టీ నాయకులు ఓబులరెడ్డి, కాంబల్లె గంగాధర్‌రెడ్డిలతో కలిసి సోమవారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ఇటీవల జరిగిన జెడ్పీటీసీ ఉప ఎన్నికల్లో యర్రబల్లె చెరువుకు నీరందిస్తామని తమ పార్టీ నాయకులు వాగ్దానం చేశారన్నారు. చెరువుకు నీరందించడం ద్వారా హామీ నెరవేరిందన్నారు. రైతుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్తశుద్ధితో కృషి చేస్తారని పార్థసారధిరెడ్డి వెల్లడించారు.

ఏపీఐఐసీ డైరెక్టర్ కొండా భాస్కర్ రెడ్డికి ఘన సన్మానం

విశాలాంధ్ర-రాయచోటి రూరల్: ఏపీఐఐసీ డైరెక్టర్‌గా నియమితులైన కొండా భాస్కర్ రెడ్డిని వారి నివాసంలో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన లక్కిరెడ్డిపల్లె టౌన్‌కు చెందిన టీడీపీ నాయకులు అటవీశాఖ డైరెక్టర్ యర్రగొల్ల రెడ్డెయ్యతో కలిసి మండల బి.సి. మైనారిటీ నాయకులు విజయభాస్కర్, మహమ్మద్ రఫీ, సాదుల్లా, రవి ఆచారి, అరీఫుల్ల బడుగు వాసు ముక్తియార్ భాస్కర్‌రెడ్డి మొదలగువారు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో మాజీ డీసీసీబీ డైరెక్టర్ పోలిరెడ్డి సుబ్బారెడ్డి, దేవప్రకాష్ రెడ్డి, మొదుగువారిపాల్లొని సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కి, యువ నాయకులు లోకేష్ బాబుకి, మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికి, సోదరులు లక్ష్మీ ప్రసాద్ రెడ్డి, మౌర్యరెడ్డి, మండిపల్లి కుటుంబ సభ్యులకు, కృతజ్ఞతలు తెలియచేసారు.

ప్రతి శుక్రవారం పేదలకు రాగిముద్ద, పప్పు

విశాలాంధ్ర-వేంపల్లి: వేంపల్లెలో ఇక నుంచి ప్రతి శుక్రవారం పేదలకు రాగిముద్ద పప్పుతో పాటు చట్నీ పెడతామని టిడిపి నాయకులు పేర్కొన్నారు. వేంపల్లె పంచాయతీ పరిధిలోని పులివెందుల రోడ్డు రషీద్ లేత్‌మిషన్ సమీపంలో సోమవారం పేదలకు రాగిముద్ద పప్పు, చట్నీ ఆహారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి శుక్రవారం పేదలకు ఉచితంగా రాగిసంగటి, పప్పు, చట్నీ అందజేస్తామన్నారు. చిరుధాన్యాలలో ఒకటైన రాగులతో తయారు చేసిన సంగటి ఆరోగ్యానికి ఎంతో మంచిదన్నారు. పెద్దపెద్ద హోటళ్లలో బిరియాని వంటి ఖరీదైన భోజనం చేయాలంటే పేదలకు ఆర్థికభారం పడుతుందన్నారు. వారిలో ఒకపూటైనా పేదలకు రాగిసంగటి అందించాలన్నదే తమ కోరిక అన్నారు. ఇటీవల కాలంలో బీపి, షుగర్ వంటి వ్యాధులు ఎక్కువవ్వయ్యాన్నారు. పేదల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని తాము ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. కార్యక్రమంలో టిడిపి మండల కార్యదర్శి మహ్మద్, కొయ్యల డిపో శీను, అంజి తదితరులు పాల్గొన్నారు.

వృత్తి ధర్మాన్ని నిర్వర్తిద్దాం ..హక్కుల కోసం పోరాడుదాం

- ఎస్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు రఘునాథరెడ్డి పిలుపు

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్: ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేసే క్రమంలో మన వృత్తి ధర్మాన్ని శ్రద్ధతో నిర్వర్తించి, తదుపరి మన హక్కుల కోసం పోరాటాలు చేద్దామని ఎస్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు రఘునాథరెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం పోరుమామిళ్లలోని వర్ష కోచింగ్ సెంటర్ నందు శిక్షణ పొంది మెగా డీఎస్సీ 2025 నందు నూతన ఉపాధ్యాయులుగా ఎంపిక కాబడిన అభ్యర్థులకు డైరెక్టర్ బి.రమేష్ ఆధ్వర్యంలో గౌరవ సలహాదారులు జి.వి. కుల్లాయప్ప అధ్యక్షతన నిర్వహించిన అభినందన సభకు ముఖ్య అతిథిగా హాజరైన మల్లు రఘునాథరెడ్డి మాట్లాడుతూ మారుమూల ప్రాంతమైన పోరుమామిళ్లలో డీఎస్సీ కోచింగ్ సెంటర్ నిర్వహించి సుమారు 125మంది అభ్యర్థులు డీఎస్సీకి ఎంపిక కావడంలో కోచింగ్ సెంటర్ యాజమాన్యం చేసిన కృషి అభినందనీయమన్నారు. అన్ని రంగాలలో కల్లా విద్య, వైద్యరంగం ప్రధానమైనవని పేర్కొన్నారు. అటువంటి విద్యారంగాన్ని బలోపేతం చేసే క్రమంలో కాబోయే ఉపాధ్యాయులుగా మీరంతా మన దగ్గరకు వచ్చే పేద బడుగు బలహీన మధ్యతరగతి వర్గాల పిల్లలకు చక్కటి విద్యాబోధన అందించి మన వృత్తి ధర్మాన్ని బాధ్యతాయుతంగా నిర్వహిద్దామన్నారు. రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి రమణారెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్యం రాకమునుపే ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఆవిర్భవించిన ఎస్టీయూలో మీరంతా సభ్యులుగా చేరాలన్నారు. వృత్తిపరమైన సర్వీసు విషయాలలో, సమస్యల పరిష్కారంలోనూ బాధ్యతాయుత ఉపాధ్యాయ సంఘంగా సహకారం అందించడానికి మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామన్నారు. తదనంతరం డీఎస్సీ ద్వారా ఎంపికైన ఉపాధ్యాయ అభ్యర్థులందరినీ వారి తల్లిదండ్రులతో కలిపి శాలువా, మెమెంటోళ్ళతో యాజమాన్యం రమేష్, జీవీ కుల్లాయప్ప తదితరులు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టియు నాయకులు చంద్రహాస్ రెడ్డి, బాలరాజు, వాకా చంద్రశేఖర్, వివి కృష్ణారెడ్డి, ఆనంద్, బాల ఓబయ్య, రమణ, రవీంద్రబాబు, రాజగోపాల్ మరియు కోచింగ్ సెంటర్ సిబ్బంది మధు నాయబ్ రసూల్ సాగర్ శీను, అభ్యర్థుల తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

స్త్రీ శక్తికి నెల రోజులు

విశాలాంధ్ర-రాయచోటి రూరల్: స్త్రీ శక్తి పథకం ద్వారా ఆర్టీసీ విజయంపై సీఎం ప్రశంసలు సంతోషం కలిగించాయని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. స్త్రీశక్తి పథకం నేస్తం నేటితో నెల రోజులు గడిచిం దని ఘనవిజయం కోసం కృషి చేసిన ఆర్టీసీ అధికారులు, సిబ్బందికి అభినందనలు తెలియజేశారు. ఉచిత బస్సు అమలు సాధ్యం కాదనే విమర్శలు 50% మహిళల్ని వంటింటికే పరిమితం చేస్తే వారి శక్తియుక్తులు వృథా అవుతాయి అని ఆయన అన్నారు. స్త్రీ శక్తి పథకం ఆర్థిక వ్యవస్థలో సానుకూల మార్పులు తీసుకొచ్చింది.. ఆర్టీసీలో 90% ఆక్యుపెన్సీ నమోదుపై కలెక్టర్ల సమావేశంలో సీఎం ప్రశంస వెల్లువెత్తారు. అదే తరుణంలో ఆటో డ్రైవర్లకు అక్టోబర్ 1న రూ.15 వేల సహాయం అందజేస్తాం అని అన్నారు.

ఫుట్‌పాత్‌పై ఏర్పాటు చేసిన వైన్స్ షాపును తొలగించాలి

- డిఆర్ఓకు సిపిఐ వినతి

విశాలాంధ్ర-కడప రూరల్: అర్ధాంతరంగా, ఇష్టారాజ్యంగా నిబంధనలను అతిక్రమించి పార్కింగ్ లేకుండా రాజీవ్ మార్గ్ ఫుట్ పాత్ పై ఏర్పాటుచేసిన రెడ్డి వైన్స్ షాపును తొలగించాలని సిపిఐ నగర కార్యదర్శి యన్ వెంకట శివ డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్లోని ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక లో సిపిఐ ప్రతినిధి బృందం వెంకట శివ, శంకర్ నాయక్, బ్రహ్మం, జయరామయ్యలు జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వర నాయుడుకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వెంకట శివ మాట్లాడుతూ కడప నగరంలో రాజీవ్ మార్గ్ సిపి బ్రౌన్ విగ్రహం నుండి యోగివేమన, రాజీవ్ పార్క్ మీదుగా కలెక్టర్ సుబ్రహ్మణ్యం విగ్రహం వరకు ఒక ప్రత్యేకమైన ప్రాంతంగా అభివృద్ధి చెందుతూ ఉదయం, సాయంత్రం వాకర్స్‌కు, మహిళలకు, పిల్లలకు, సీనియర్ సిటిజన్స్ కు అనువుగా అనుకూలంగా ఉండే మార్గమన్నారు. ఇటువంటిచోట ఉన్నఫలంగా మద్యం షాపును ఏర్పాటు చేయడం, అది కూడా ఎక్కడో ఇందిరానగర్ బైపాస్ రోడ్డులో ఏర్పాటు చేసుకొని ఇక్కడికి షిఫ్ట్ చేసిన విధానం సరికాదన్నారు. ప్రజాగ్రహం కట్టలు తెంచుకోకముందే నిబంధనలు అతిక్రమించి ఏర్పాటుచేసిన మద్యం షాపు పట్ల, పర్మిట్ రూముల పట్ల మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారులు వెంటనే తగు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేకపోతే ఆందోళన తప్పదని వారు పేర్కొన్నారు.

వాలంటీర్ల సమస్యలపై అసెంబ్లీలో చర్చించి విధుల్లోకి తీసుకోవాలి

- ఎఐవైయఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెద్దుల్లపల్లి ప్రభాకర్

విశాలాంధ్ర-కడప రూరల్: అలాంటి ఏమైనా తిరిగి విధుల్లోకి తీసుకొని గౌరవ వేతనం 10000 ఉద్యోగ భద్రత కల్పించాలని అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెద్దల్లపల్లి ప్రభాకర్, ఏపీ వాలంటీర్స్ అసోసియేషన్ రాష్ట్ర కన్వీనర్ సుబ్బయ్యలు డిమాండ్ సోమవారం కడప కలెక్టర్ లో వీఆర్వో విశ్వేశ్వర నాయుడు కి వినతిపత్రం సమర్పించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిలో పనిచేసిన వాలంటీర్ వ్యవస్థను కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు వాలంటీర్లకు 10,000 గౌరవ వేతనం ఇస్తాం. ఉద్యోగ భద్రత కల్పిస్తాం అని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర కావస్తున్నా వాలంటీర్ల గురించి ఆలోచించ పోవడంతో 2,60,000 వాలంటీర్ల కుటుంబాలు రోడ్డున పడ్డాయని వారు అన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలు ఏమయ్యాయి అని వారు ప్రశ్నించారు. రాష్ట్రంలో పౌర సేవల కోసం గత ప్రభుత్వం వాలంటీర్ల వ్యవస్థను ఏర్పాటు చేసింది చాలీచాలని 5000 గౌరవ వేతనంతో ప్రజలకు వాలంటీర్లు సేవలందించారు. ఉన్నత విద్యను అభ్యసించిన వారు సైతం వాలంటీర్లుగా ప్రజలకు సేవలు అందించారు. కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా వాలంటీర్ల కుటుంబాలు రోడ్డున పడ్డాయి. ఈనెల 18 నుండి జరిగే అసెంబ్లీ సమావేశాలలో వాలంటీర్ల గురించి చర్చించి వారి సమస్యల పరిష్కరించి వారిని తిరిగి విధుల్లోకి తీసుకొని గౌరవ వేతనం 10వేల రూపాయలు ఇచ్చి వాలంటీర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. వాలంటీర్లపై అసెంబ్లీలో చర్చించి ఈ దసరాకు వాలంటీర్లకు తీపి కబురు అందిస్తారని కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి శివ నాగేంద్ర వాలంటీర్ అసోసియేషన్ నాయకులు సుబ్బారెడ్డి, ఇషాక్ అహ్మద్, అహ్మద్, రాము, శ్రీను, హరి, సుధీర్, వీరాంజనమ్మ, ఏఐవైఎఫ్ నాయకులు అరుణ్, చంద్రలు పాల్గొన్నారు.

ఐఈఐ ఆధ్వర్యంలో ఘనంగా ఇంజనీర్స్ డే వేడుకలు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: భారతరత్న సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి సందర్భంగా సోమవారం కడపలో ఇంజనీర్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ది ఇన్స్టిట్యూషన్ ఆఫ్ ఇంజనీర్స్ (ఇండియా) కడప శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏపీట్రాన్స్కో చీఫ్ ఇంజనీర్ ఇంజ. డి.వి.కృష్ణ కుమార్, గౌరవ అతిథిగా ఇంజ. కె. సుధాకర్ రాజు హాజరయ్యారు. సర్ విశ్వేశ్వరయ్య వంశానికి చెందిన కుమారి మోక్షగుండం సుప్రియ జ్యోతి ప్రజ్వలన చేయడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, దేశ నిర్మాణంలో ఇంజనీర్ల పాత్రను కొనియాడారు. అనంతరం, వ్యాసరచన పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐఈఐ చైర్మన్ డా.వి. ఆదినారాయణ రెడ్డి, గౌరవ కార్యదర్శి ఇంజ. ఎ.వెంకటేశ్వర్లు, ఐఈఐ సభ్యులు, ఇంజనీరింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.

ఆటో కార్మికులకు ఆర్థిక సహాయం అందించాలి: ఏఐటీయూసి

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్: ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, సీపీఐ మండల కార్యదర్శి రవికుమార్, ఏఐటీయూసీ మండల అధ్యక్షులు పిరయ్యలు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి రవి కుమార్, ఏఐటీయూసీ నాయకుడు పేరయ్యలు మాట్లాడుతూ సోమవారం ఏఐటీయూసీ రాష్ట్ర సమితి పిలుపుమేరకు పోరుమామిళ్ల పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ నుండి ర్యాలీ నిర్వహించి తాసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి చంద్రశేఖర్ రెడ్డికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. కూటమి ప్రభుత్వం ఆగస్టు 15 తేదీన ఉచిత బస్సు మహిళలకు ఏర్పాటు చేయడం, ఆటో డ్రైవర్లకు తీవ్ర అన్యాయం చేయడం వారి కుటుంబాలు రోడ్డు పాలయ్యే పరిస్థితి నెలకొన్నది.ఆటో డ్రైవర్స్ మోటారు వాహనాలకు పోలీస్, రవాణా శాఖ అధికారులు ఇస్తున్న ఇ-చలానాల, రాష్ట్ర ప్రభుత్వం ఆటో కార్మికులపై, కక్ష సాధింపుగా జి.ఓ.నెం. 21,31ని రద్దు చేయాలని,భారీగా పెంచిన డీజిల్, పెట్రోల్, వంట గ్యాస్, నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించాలని, ఎఫ్ సి, ఇన్సూరెన్స్, రికార్డు ఉన్న ప్రతి ఆటో డ్రైవర్‌కు రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించాలని కోరారు. ఏఐటీయూసీ మండల నాయకులు కేశవ, ఆటో యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు అబ్దుల్ ఖాదర్, చంద్ర, గౌరవ అధ్యక్షులు ఈశ్వరయ్య, ప్రభాకర్, యూనియన్ నాయకులు, నర్సింలు, వెంకటేశ్వర్లు, గురప్ప, లాజరు, గోపన్న, పిరయ్య, రామయ్య, దిలీప్, రామ్మోహన్, దిలీప్, పీరావలి, ఖాసిం, అధిక సంఖ్యలో కార్మికుల పాల్గొన్నారు.

మోక్షగుండం విశ్వేశ్వరయ్య సేవలు మరువలేనివి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: మోక్షగుండం విశ్వేశ్వరయ్య సేవలు మరువలేనివని నగరపాలక సంస్థ ఎస్ఈ చెన్నకేశవరెడ్డి ఈఈ విజ యకుమార్ రెడ్డి, ధనలక్ష్మి, పబ్లిక్ హెల్త్ రమ ణమూర్తిలు అన్నారు. సోమవారం సర్ మోక్ష గుండం విశ్వేశ్వరయ్య జయంతి సందర్భంగా నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో ఇంజనీరింగ్ డే కార్యక్రమాన్ని ఏర్పాటు చేశా రు. వారు మాట్లాడుతూ కర్ణాటకకు చెందిన మోక్షగుండం విశ్వేశ్వరయ్య చేసిన సేవలు భారతదేశమే కాకుండా ప్రపంచంలోనే పేరు తెచ్చుకున్న మహానీయుడు అని కొనియాడా రు. విశ్వేశ్వరయ్య ఇంజనీరింగ్ పూర్తిచేసిన తర్వాత దక్కన్ ప్రాంతంలో చక్కని నీటిపారుదల వ్యవస్థను రూపొందించటంలో నిమగ్నమైయ్యారు. నీటి ప్రవాహానికి తగినట్టుగా ఆనకట్టకు ఎటువంటి ప్రమాదం కలగకుండా నీరునిల్వ చేయగలిగే ఆటోమేటిక్ వరద గేట్లు వ్యవస్థను రూపొందించారని కొనియాడారు. ఈ సమావేశంలో డి ఈ లు, మణి గోపాల్ రెడ్డి, దిల్షాద్, సుధాకర్ నాయక్, విష్ణువర్ధన్ రెడ్డి, బాల మల్లేశు, సూపరిండెంట్, గురప్ప, సీనియర్ అసిస్టెంట్ శివకుమార్, శ్రీరాములు, ఏఈలు, దేవేంద్ర, భువన్ కుమార్, ప్రశాంత్ రెడ్డి, శ్రీకాంత్, ప్రతాప్ రెడ్డి, చంద్రశేఖర్, నిరూప, అమ్యూనిటీ సెక్రటరీలు, వర్క్ ఇన్స్పెక్టర్లు ఇంజనీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.